ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం


తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 08 మార్చి 2025

సంపుటి: 16 | సంచిక: 66
పేజీలు: 08 | వెల: రూ.2:00

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## నాసా వ్యోమగాములను భూమ్మీదకు తీసుకువస్తాం

### మస్క్‌కు బాధ్యత అప్పగించానన్న ట్రంప్

వాషింగ్టన్,మార్చి7(సాక్ష్యం): నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లను త్వరలో భూమి మీదకి తీసుకువస్తామని అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రకటించారు. వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లు 9 నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)లో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరు వ్యోమగాములు తిరిగి వచ్చినపుడు, వారిని పలకరించడానికి తాను సిద్ధంగా ఉంటానని ట్రంప్ అన్నారు. ఓవల్ ఆఫీసులో గురువారం కీలక ప్రకటన చేశారు. 'మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాం. తీసుకువెళ్లడానికి వస్తున్నాం' అని వ్యోమగాములకు సందేశం పంపామని అన్నారు. వారిని భూమిపైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. వ్యోమగాములను సురక్షితంగా భూమిపైకి తీసుకువచ్చే బాధ్యతను ఎలన్ మస్క్‌కు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే రెండువారాల్లో మస్క్ వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకువచ్చే స్పేస్ ఎక్స్ క్యాప్సూల్‌ను సిద్ధం చేస్తున్నారని అన్నారు.




# సంపాదకీయం

## బీమా పాలసీలపై జిఎస్టీ దందా !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసింది. మలిదశ సమావేశాలు మార్చి పదినుంచి పక్షం రోజులు జరుగనున్నాయి. ఇవే అత్యంత కీలకమైన రోజులు. విపక్షానికి ఇది నిజంగా పరీక్షాకాలం. వారు అనేకానేక సమస్యలను లేవనెత్తడానికి అవకాశం కొనితెచ్చుకోవాలి. గొడవలతో బాయ్‌కాట్లతో సమస్యలు పరిష్కారం కావు. ఇందులో అత్యంత ప్రధానమైనది జిఎస్టీ అని గుర్తించాలి. జిఎస్టీతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న బాదుళ్లను చర్చించాలి. ఎందుకంటే అధికార పార్టీ కాబూలీవాలాల లాగా వసూళ్లకు తెగిస్తోంది. పదేళ్లుగా పోరాటం చేస్తే..ఆదాయపు పన్నును 12 లక్షలకు చేర్చినా అందులోనూ మెలికలే పెట్టారు. మధ్యతరగతి ప్రపజలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆర్థిక అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడం లేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే తమ వాదనలు చేస్తోంది. బిజెపి ఎంపిలు కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకోవడం లేదు. కుక్కిన పేనుల్లా మోడీ ముందు మోకరిల్లుతున్నారు. ఆహా మోడీ..ఓహో మోడీ అంటూ భజనలు చేయడానికే సమయం కేటాయిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. ఎవరైనా చర్చించినా దానిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడితో విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జిఎస్టీపై గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమె చేసిన ఎదురుదాడి ప్రసంగమే ఇందుకు నిదరర్శనం. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వ 18 శాతం జిఎస్‌టి విధించడం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్ఠంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారం పై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, గతేడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుంటున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా దీనిని లేవెనెత్తినా..ఆయనను ఈగలాగా తీసిపారేశారు. ఆయన సూచనలకు విలువనివ్వలేదు. దీంతో పాలసీలపై పడే భారం మరింత పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. ఆరోగ్య పాలసీలను పక్కన పెట్టి ప్రభుత్వం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆరోగ్యశ్రీలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది కాస్తా కార్పోరేట్ ఆస్పత్రులను ప్రోత్సహించేలా మారుతోంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. గతేడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్తప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైందని ఆనాటి కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో తెలిపారు. అది చాలదన్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్లు చేయాలని కేంద్రం భావిస్తోంది. 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా ఏటా 24 వేల కోట్ల రూపాయలు కేంద్ర బొక్కసానికి చేరుతున్నాయని అంచనా! ప్రజల రక్త మాంసాలతో ఖజానాను నింపాలని చూడటం సబబు కాదు. దుర్మార్గమైన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరిచుకోవాలి. దీనిపై పోరాటం ఒక్కటే శరణ్యం. లేదా దీనిపై కేంద్రమే ఓ నిర్ణయం తీసుకుని జీవితబీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీ ఎత్తేయాలి. పేద, మధ్య తరగతి ప్రజలు రక్తమాంసాలు వెచ్చించి కడుతున్న పాలసీలపై జిఎస్టీ విధించడం దుర్మార్గం కాక మరోటి కాదని మోడీ ప్రభుత్వం గుర్తించాలి.

## పునర్విభజన పోరాటంకోసం జేఏసీ



మొదటిపేజీ తరువాయి..

వాటి సంఖ్య గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విదితమే. మరోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

# దక్షిణాదిపై కుట్ర

మొదటిపేజీ తరువాయి..

మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ పక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణది అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో కూడిన నమూన అని రేవంత్ వివరించారు. అహ్మదాబాద్.. హైదరాబాద్‌లోని మౌలిక వసతులను పోల్చి చూడాలని మీడియాకు సూచించారు. "హైదరాబాద్‌తో పోటీ పడే ఔటర్ రింగు రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం అహ్మదాబాద్‌కు ఉన్నాయా? గుజరాత్‌లో ఫార్మా, ఐటీ పెట్టుబడులు ఉన్నాయా..? గుజరాత్‌లో ఏం ఉంది? నేను అహ్మదాబాద్, ముంబయి, బెంగళూర్, ఢిల్లీతో పోటీ పడడం లేదు. నేను న్యూయార్క్, సియోల్, టోక్యోతో పోటీపడాలనుకుంటున్నాం. మా తెలంగాణ నమూనాతో ఎవరూ పోటీ పడలేరు."మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకు ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు రేవంత్. "30 వేల ఎకరాల్లో అద్భుతమైన నగరం నిర్మించే పని ప్రారంభించాం. అయిదేళ్ల తర్వాత వచ్చి చూడండి. ప్రపంచంలో అత్యుత్తమ నగరం నిర్మించబోతున్నాం. గుజరాత్, అహ్మదాబాద్‌లో అటువంటి నగరం ఎక్కడైనా ఉందా.? కోవిడ్ సమయంలో ఔషధాలు ఎక్కడ తయారయ్యాయి. మూడో వంతు ఔషధాలు మేం సరఫరా చేశాం. భారతదేశంలోని 35 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లో ఉత్పత్తి అవుతున్నాయి. ఐటీ గురించి మేం ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అహ్మదాబాద్‌లో ఐటీ ఏం ఉంది. అహ్మదాబాద్ ఐటీ, హైదరాబాద్ ఐటీ ఎగుమతులు చూడండి." అని సవాల్ చేశారు. హైదరాబాద్ అభివృద్ధి ఇప్పటి కాదన్నారు రేవంత్ గిఫ్ట్ సిటీలో ప్రయోజనాలు కల్పిస్తున్నారు. హైదరాబాద్‌కు ఎందుకు ఇవ్వరు. గిఫ్ట్ సిటీలో యూనివర్సిటీ, పరిశ్రమ ఏ పెట్టుబడి వచ్చినా లాభాలు ఆయా దేశాలకు తీసుకెళ్లే అవకాశం ఇచ్చారు. హైదరాబాద్‌కు ఆ అవకాశం ఎందుకు ఇవ్వడం లేదు" అని నిలదీశారు. మోదీతో తనకు ఎలాంటి వ్యక్తిగతంగా విభేదాలు లేవని రేవంత్ స్పష్టం చేశారు. మోదీ విధానాలతో విభేదిస్తున్నానని అన్నారు. "మోదీ దేశానికి ప్రధానమంత్రి ఆయనకు గౌరవం ఇవ్వాలి. ఆయనను కలిసి మా రాష్ట్రానికి కావల్సినవి అడగడం నా హక్కు, బాధ్యత.. ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఎన్నికల్లో గెలిపించి ముఖ్యమంత్రి చేశారు. అందుకే ఆయనతో కలిసినట్టు చెప్పుకొచ్చారు."

మోదీతో సన్నిహితంగా ఉండటం కాంగ్రెస్ పార్టీకి నచ్చడం లేదనే పుకార్లపై రేవంత్ సూటిగా రియాక్ట్ అయ్యారు." పార్టీ వేరు.. ప్రభుత్వం వేరు... ప్రభుత్వాలు కలిపి పని చేస్తాయి. ముఖ్యమంత్రిగా నేను ప్రధానమంత్రిని గౌరవిస్తా. నేను పార్టీ వేదికపై పార్టీ విషయాలు మాట్లాడతా. స్కిల్ యూనిర్సిటీకి గౌతం అదానీ రూ.వంద కోట్లు ఆఫర్ తిరస్కరించడం వెనకు ఎవరూ లేరు. దీన్ని పార్టీ వ్యతిరేకించలేదు. మా ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకించాయి. ప్రజలకు కోసం రూ. 100 కోట్లను తేవాలనుకున్నా. బీజేపీ అదానీ నుంచి తీసుకున్న బాండ్లను ఎందుకు వెనక్కి ఇవ్వలేదు. నేను వెనక్కి ఇచ్చా. నేను ఎటువంటి అపవాదు ఎదుర్కొదల్చుకోలేదు..' అని వివరించారు. తెలంగాణలో హామీలపై అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన రేవంత్ రెడ్డి...." కేసీఆర్ సృష్టించిన భావనలో అంతా ఉన్నారు. తెలంగాణ అప్పులు రూ. 3.50 లక్షల కోట్లు కాదు. రూ.7 లక్షల కోట్లు. 2014లో మేం తెలంగాణ ఏర్పాటు చేసినప్పుడు వేల కోట్ల రుణాలను మూడు నెలల్లోపు మాఫీ చేశాం. భారతదేశంలో తొలిసారి నేను ఇంత రుణమాఫీ చేశా%% ఇప్పటి వరకు ఎవరూ చేయలేదు." అని తెలిపారు. ఇలా ఉచితాల గురించి చర్చ జరగాలని రేవంత్ అభిప్రాయపడ్డారు. అంతా మాట్లాడాలి అన్నారు. గదిలో ఒకటి మాట్లాడుతున్నారని బయట మరొకటి మాట్లాడుతున్నారని కొన్ని పార్టీలను ఉద్దేశించి విమర్శలు చేశారు. "ఒకే దేశం – ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలపై కాకుండా వీటిపై చర్చ జరగాలి. మూల ధన వ్యయంపై (క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్) చర్చ జరగాలి. నేను నెలకు రూ.500 కోట్లు కూడా క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌పై పెట్టలేకపోతున్నా. రానున్న రోజుల్లో రాష్ట్రం, దేశం ఏం కావాలి."నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని తానే మొట్ట మొదట లేవనెత్తాని రేవంత్ గుర్తు చేశారు. "ఏం చేసినా బీజేపీకి దక్షిణాదిలో ఏం రావడం లేదు. దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకోవాలని బీజేపీ భావిస్తోంది. ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని బీజేపీ ఎంచుకుంది. దక్షిణాది ప్రాతినిధ్యాన్నితగ్గించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. " అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కుటుంబ నియంత్రణ చేపట్టాలని ఎవరు ఆదేశించారు. కుటుంబ నియంత్రణ వచ్చాకే మేం ఇద్దరం.. మాకు ఇద్దరం.. మేం ఇద్దరం.. మాకు ఒక్కరు నినాదాలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే దక్షిణాది అమలు చేసింది. ప్రభుత్వం చెప్పింది చేస్తే మాపై ప్రతీకారం తీర్చుకుంటారా.? కుటుంబ నియంత్రణ విధానానికి ముందైన 1971 లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టండి." అని కేంద్రానికి సూచించారు. "పిల్లలు ఎక్కువమంది కనడం అనేది వేరే అంశం. దానికి



లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురలీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి రెడ్డి. కులీ కుతుబ్ షాహీ నుంచి ప్రారంభమైందని వివరించారు. "కులీ కుతుబ్ షా తర్వాత నిజాం సర్కార్, తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం, స్వాతంత్ర్యం తర్వాత మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి.. అలా ఆ తర్వాత ఇప్పుడు నేను ఉన్నా... 450 ఏళ్లకుపైగా చరిత్ర తెలంగాణ, హైదరాబాద్‌కు ఉంది. చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు కట్టారా? సికింద్రాబాద్ కంటోన్మెంట్ రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు కట్టారా.? హైదరాబాద్‌లో ప్రముఖ కట్టడాలన్నీ 450 ఏళ్ల నుంచే ప్రారంభమయ్యాయి. ప్రభుత్వాలు మారినా ముఖ్యమంత్రులు మారినా అభివృద్ధి కొనసాగింది. మీరు హైదరాబాద్ రండి.. ప్రపంచంలోనే అత్యుత్తమైన గాజులు, ముత్యాలు చార్మినార్ వద్ద దొరుకుతాయి. ఇప్పుడు డాలర్ల మార్పిడి చేస్తున్నాం. 400 ఏళ్ల క్రితమే అక్కడ నగదు మార్పిడి ఉంది. ప్రపంచంలోని ఎక్కడ నగదు (నోట్) తీసుకువచ్చినా అక్కడ మార్చుకోవచ్చు." అని అన్నారు. అందుకే ఎవరిపై పక్షపాతం చూపొద్దు అని మోదీకి రేవంత్ రెడ్డి సూచించారు. "మోదీ గిఫ్ట్ సిటీ తీసుకెళ్లారు. ఎవరైనా విదేశీయుడు గిఫ్ట్ సిటీలో పెట్టుబడులు పెడితే లాభాలు వాళ్ల దేశానికి తీసుకెళ్లే అవకాశం ఇచ్చారు. భారతదేశంలో ఇతర రాష్ట్రాలకు ఎందుకు ఆ అవకాశం ఇవ్వలేదు." అని ప్రశ్నించారు. "మోదీ ఈ దేశానికి ప్రధానమంత్రి.. అలాంటప్పుడు గిఫ్ట్ సిటీకి ఎందుకు ప్రత్యేక రాయితీలు ఇచ్చారు. నేను ఈ మీడియా ద్వారా మోదీ, బీజేపీని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్న....మీరు గిఫ్ట్ సిటీలో పెట్టుబడులు పెట్టేవారికి ఎన్నో ప్రత్యేక అవకాశాలు, రాయితీలు ఇచ్చారు.. నిబంధనలు అతిక్రమించి రాష్ట్రానికి ఉన్న అప్పులు రూ.69 వేల కోట్లు. కేసీఆర్ పదేళ్ల కాలంలోనే రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి వెళ్లారు. మా రాష్ట్రానికి ఇప్పుడు నెలకు ఉన్న ఆదాయం రూ.18,500 కోట్లు... జీతాలు, పింఛన్లకు నెలకు రూ.6,500 కోట్లు, ఈ అప్పులకు వడ్డీలకు రూ.6,500 కోట్లు నెలకు మేం కట్టాలి. మేం తిన్నా తినకపోయినా.. టీ తాగినా, తాగకపోయినా ప్రతి నెల పదో తేదీ లోపు రూ.13 వేల కోట్లు చొప్పున కట్టాలి. మిగిలిన రూ.5 వేల కోట్లు, రూ.5,500 కోట్లతో మేం అభివృద్ధి, సంక్షేమం చేపట్టాలి. " అని అప్పులు గురించి వివరణ ఇచ్చారు. తాము అధికారంలోకి రాక ముందు అప్పులు చాలా తక్కువ ఉన్నాయని భ్రమ పడ్డామని రేవంత్ తెలిపారు. కానీ కుర్చీలో కూర్చున్న తర్వాతే అసలు సంగతి తెలిసిందని వివరించారు. "మీలాగే నేను కూడా రాష్ట్రానికి రూ.3.75 లక్షల కోట్ల అప్పు ఉందనుకున్నా. వచ్చే ఆదాయంతో అన్నీ చేయగలమనుకున్నా. కుర్చీలో కూర్చున్న తర్వాత అసలు విషయం బయటపడింది." గ్యారంటీలు అమలు చేయలేమని చెప్పడం లేదన్నారు రేవంత్. ప్రస్తుతానికి తాము ఏదోలా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. "నేను గ్యారంటీల గురించి చెప్పడం లేదు.. నేను అప్పులకు తిరిగి చెల్లించే గ్యారంటీల గురించి చెబుతున్నా. నేను గ్యారంటీలు చేయమని చెప్పడం లేదు. మా పరుగు సాగుతోంది.. మా పరుగును సాగనివ్వండి. వేగం ఆనందాన్ని ఇస్తుంది. అది ప్రమాదకరం కూడా. ఢిల్లీలో అనేక గ్యారంటీలు ఇచ్చిన మోదీని ఎవరూ ప్రశ్నించడం లేదు. మోదీ గ్యారంటీలకు వ్యతిరేకమైతే ఢిల్లీలో ఎందుకు ఇచ్చారు. మేం 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 సమయం ఉంది. 30 ఏళ్ల తర్వాత చేపట్టమనండి... అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలు పెరుగతాయి." అని నవ్వుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. "దక్షిణాది రాష్ట్రాలే కాదు పంజాబ్ నుంచి మనీష్ తివారి ఏం చెబుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు నష్టమే. బీమారు (బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్) రాష్ట్రాలే ఎక్కువగా లబ్ధిపొందుతున్నాయని చెబుతున్నారు. పంజాబ్ కూడా లాస్ అవుతోంది. ఉత్తరప్రదేశ్‌లో 80 సీట్లు ఉంటే 50 శాతం పెంచాలనుకుంటే 120 అవుతాయి. తమిళనాడులో 39 సీట్లున్నాయి. 50 శాతం చొప్పున పెంచితే 60 వస్తాయి. ఇప్పుడు ఆ రెండు రాష్ట్రాల తేడా 40 సీట్లు ఉంటే ప్రోరేటా ప్రకారం చేస్తే 60 సీట్లు తేడా వస్తాయి. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? దక్షిణాదిలో మొత్తం 126 ఉంటే 50 శాతం ప్రకారం పెరిగితే ఇంకో 60 నుంచి 62 సీట్లు గరిష్టంగా పెరుగుతాయి. 185 సీట్లతో మావి పూర్తవుతాయి. మీకు మంచి హృదయం ఉంటే ఎందుకు అఖిలపక్షం పెట్టడం లేదు.. ఇది ప్రభుత్వపరమైన నిర్ణయం. ఎందుకు అధికారులకు వదిలేస్తున్నారు. నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకోవాలి." అని తెలిపారు. ఈ విషయంలో దేశమంతా ఏకం కావాలని రేవంత్ పిలుపునిచ్చారు."దక్షిణాది రాష్ట్రాలే కాదు ఉత్తరాది రాష్ట్రాలు కలిసి రావాలి. పంజాబ్ వంటివి కలిసి రావాలి.. పంజాబ్‌లో బీజేపీకి ఏం లేదు. అందుకే వాళ్లకు అక్కడ ఏం తగ్గినా ఇబ్బంది లేదు. వాళ్లకు ఒకట్రెండు దక్కలేదు. వాళ్లు ఒక్క పార్టీ ప్రయోజనాల కోసం చూసుకుంటున్నారు.

## భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లొద్దు

మొదటిపేజీ తరువాయి..

వెళితే వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో 351.10 ఎకరాలు, లగచర్లలో 110.32 ఎకరాల భూసేకరణకు గతేడాది నవంబరులో జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ల అమలును నిలిపివేస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది.పూర్తివివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్‌తో పాటు లగచర్ల డివిజన్ ఆర్డీవో, దుద్యాల తహసీల్దార్, టీఎస్ఐఐసీలకు నోటీసులు జారీచేస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లరాదని హైకోర్టు స్పష్టం చేసింది. భూసేకరణ నోటిఫికేషన్లను సవాలు చేస్తూ కుమ్మరి శివకుమార్, పి.గోపాల్‌నాయక్, మరో 14 మంది హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. దీనిపై జస్టిస్ జె.శ్రీనివాసరావు గురువారం విచారణ చేపట్టి ఈ ఆదేశాలు జారీచేశారు. అంతకుముందు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.ఎస్.ప్రసాద్, వి.రఘునాథ్‌లు హైకోర్టులో వాదనలు వినిపించారు. 'భూసేకరణ ఎందుకు చేపడుతున్నారు? ఎంత భూమి అవసరం? అనే వివరాలేవీ నోటిఫికేషన్‌లో లేవు సామాజిక ప్రభావ అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ, మార్కెట్ విలువ తదితరాలను నిర్ధారించకుండానే ప్రక్రియ చేపట్టారు' అని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా చేపట్టిన ఈ ప్రక్రియను నిలిపివేయాలి వారు న్యాయస్థానాన్ని కోరారు.

## 90శాతం వడ్డీ మాఫీ..

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఓటీఎస్ పథకాన్ని ఉపయోగించుకొని నగరంలోని ఆస్తి పన్ను మొండి బకాయిలున్న వారు పన్ను చెల్లించాలని సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓటీఎస్‌లో మొత్తం పన్నుతోపాటు వడ్డీ 10 శాతం చెల్లిస్తే సరిపోతుందని వెల్లడించారు. గతేడాది ప్రవేశపెట్టిన ఓటీఎస్ వల్ల సుమారు లక్ష మంది వినియోగదారులు ఆస్తి పన్ను చెల్లించారు. జీహెచ్ఎంసీ.. ఈ సారి ఆస్తి పన్నుకు సంబంధించి రూ.2 వేల కోట్లు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ఓటీఎస్‌కు అంగీకరించడంతో ఆశించిన స్థాయిలో పన్నులు వసూలవుతాయని భావిస్తోంది.

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

## 10న గ్రూప్-1 ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

## అర్హులకు రేషన్‌కార్డులు ఇస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం,మార్చి7(సాక్ష్యం): అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
WWW.SAKSHYAM.COM
హైదరాబాద్
శనివారం, 08 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 66
పేజీలు: 08 | వెల: రూ.2:00



## భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లొద్దు

- హకీంపేట, లగచర్లలో భూసేకరణ నిలిపేయండి
- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): వికారాబాద్ జిల్లాలోని మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు సర్కారు చేపట్టిన భూసేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. వివరాల్లోకి

మిగతా 2 లో..




## 90శాతం వడ్డీ మాఫీ..

- ఆస్తిపన్ను చెల్లింపులో వడ్డీరాయితీ
- మరోమారు ఓటీఎస్ ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను చెల్లింపు బకాయిదారులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. 90 శాతం వడ్డీ మాఫీతో మొత్తం ఒకేసారి పన్ను బకాయిలు చెల్లించేలా మరోసారి ఓటీఎస్‌ను అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిషోర్ ఉత్తర్వులు జారీ


మిగతా 2 లో..

"దక్షిణాది రాష్ట్రాలే కాదు పంజాబ్ నుంచి మనీష్ తివారి ఏం చెబుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు నష్టమే. బీమారు (బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్) రాష్ట్రాలే ఎక్కువగా లబ్ధిపొందుతున్నాయని చెబుతున్నారు. పంజాబ్ కూడా లాస్ అవుతోంది. ఉత్తరప్రదేశ్‌లో 80 సీట్లు ఉంటే 50 శాతం పెంచాలనుకుంటే 120 అవుతాయి. తమిళనాడులో 39 సీట్లున్నాయి. 50 శాతం చొప్పున పెంచితే 60 వస్తాయి. ఇప్పుడు ఆ రెండు రాష్ట్రాల తేడా 40 సీట్లు ఉంటే ప్రొరేటా ప్రకారం చేస్తే 60 సీట్లు తేడా వస్తాయి. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే.. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? దక్షిణాదిలో మొత్తం 126 ఉంటే 50 శాతం ప్రకారం పెరిగితే ఇంకో 60 నుంచి 62 సీట్లు గరిష్టంగా పెరుగుతాయి. 185 సీట్లతో మావి పూర్తవుతాయి. మీకు మంచి హృదయం ఉంటే ఎందుకు అఖిలపక్షం పెట్టడం లేదు.. ఇది ప్రభుత్వపరమ్మైన నిర్ణయం. ఎందుకు అధికారులకు వదిలేస్తున్నారు. నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకోవాలి."

# దక్షిణాదిపై కుట్ర

## దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

- ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్
- డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
- దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్ష
- బీజేపీది ఐస్ ఆర్ నైస్ పాలసీ
- అందుకే అధికారంలోకి రాగలుగుతుంది
- మాకు న్యూయార్క్, సియోల్, టోక్యోతో పోటీ
- అహ్మదాబాద్‌లో ఒక్కటైనా ఇలాంటిది చూపించండి
- చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు కట్టారా?
- ఎవరిపై పక్షపాతం చూపొద్దు
- హైదరాబాద్‌కు రాయితీలు ఎందుకు ఇవ్వడం లేదు
- మోదీతో వ్యక్తిగత విభేదాలు లేవు
- రాష్ట్రంలో ఇంతలా అప్పులు ఉన్నాయని తెలియదు
- కేసీఆర్ సృష్టించిన భావనలో అంతా ఉన్నారు
- తెలంగాణ అప్పులు రూ.7 లక్షల కోట్లు
- నేను గ్యారంటీల గురించి చెప్పడం లేదు
- మా పరుగు సాగుతోంది.. సాగనివ్వండి
- సిఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,మార్చి7(సాక్ష్యం): దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు.

మిగతా 2 లో..



# బీఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ

## తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ పార్టీ

- ప్రజలు ఇవాళ అనేక కష్టాల్లో ఉన్నారు
- వారి రక్షణ బీఆర్ఎస్ పార్టీనే అని నమ్ముతున్నారు
- ప్రజల ఆకాంక్షలు ప్రతిఫలించేలా బీఆర్ఎస్ రజతోత్సవం
- ఎన్నో త్యాగాలతో తెలంగాణను సాధించుకున్నాం
- వరంగల్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ
- పదేండ్ల పాటు దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నాం
- పార్టీ ప్రతినిధులతో మాజీ సీఎం కేసీఆర్
- రజతోత్సవాల నిర్వహణపై పార్టీ సమావేశం
- ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో సమీక్ష
- ఏప్రీల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం
- హాజరైన పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు


హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): 'భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్థిత్వ పార్టీ' అని ఆ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రకటించారు. 'బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల పార్టీ. ప్రజలు బీఆర్ఎస్‌ను తెలంగాణ పార్టీగా తమ సొంత ఇంటి పార్టీగా భావిస్తారు. ప్రజలు ఇవాళ అనేక కష్టాల్లో ఉన్నారు. వారి రక్షణ బీఆర్ఎస్ పార్టీనే అని నమ్ముతున్నారు' అని గులాబీ అధినేత కేసీఆర్ వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రజతోత్సవ కార్యక్రమాల నిర్వహణపై శుక్రవారం పార్టీ సమావేశం

మిగతా 7 లో..

## పునర్విభజన పోరాటంకోసం జేఏసీ

### తమిళనాడు సీఎం స్టాలిన్ చొరవ

### పలు రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాసిన స్టాలిన్



న్యూఢిల్లీ,మార్చి7(సాక్ష్యం): వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనున్న వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఏంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు. ÷రిళిక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో

మిగతా 2 లో..

## ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటిస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2.5 శాతం డీఏ వల్ల ఆర్టీసీపై ప్రతి నెల రూ.3.6 కోట్ల భారం పడనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరవాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు రూ.5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి

మిగతా 2 లో..



# నియోజకవర్గాలు ఒక్కటీ కూడా తగ్గవు

### మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన

### వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు

### మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప

మిగతా 7 లో..

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు,

మిగతా 2 లో..

## 10న గ్రూప్-1 ఫలితాలు

### ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్గ ÷నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి

మిగతా 2 లో..

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

- ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం
- ముఖ్యఅతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్
- కిషన్‌రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి



హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): పార్లమెంట్ మలివిడత సమావేశ్వాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు.

మిగతా 7 లో..

# సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు ధైర్యంగా పోరాడాలి

వరంగల్ జిల్లా ప్రధాన
న్యాయమూర్తి వి. బి. నిర్మల గీతాంబ



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** ముందు తరాలతో పోల్చుకుంటే ప్రస్తుత తరంలో మహిళలు విభిన్న రంగాల్లో ముందు వరుసలో నిలుస్తున్నారని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మల గీతాంబ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మల గీతాంబ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు వెనుకబడి లేరని, అన్ని రంగాల్లో ముందు నిలుస్తున్నారని అన్నారు. ముందు తరాలతో పోల్చుకుంటే విభిన్న రంగాల్లో ముందున్నామన్నారు. కలెక్టర్లు, పోలీస్, తదితర ఎన్నో ఉద్యోగాలు మొదలుకొని ఆకాశం వరకు మహిళలు ఎన్నో అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందు నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఎందులోనూ తీసుపోలేరని, ఉద్యోగాలు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, అందుకు కలెక్టర్లు, తదితర ఎంతోమంది ఉద్యోగులే నిదర్శనం అని అన్నారు. ఒకరికొకరు గౌరవించుకున్నప్పుడే సమాజం ఎంతో ముందుకు వెళ్తుందన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు ధైర్యంగా పోరాడాలన్నారు. మహిళలు జీవిత మార్గంలో లక్ష్యాన్ని కష్టపడి సాధించాలన్నారు. మనం కష్టపడి సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని నెమరు వేసుకున్నప్పుడు ఎంతో సంతోషంవేస్తుందన్నారు. విభిన్న రంగాలలో రాణిస్తున్న మహిళలు మరెంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్నో అవరోధాలను దాటి ఉన్నత స్థానంలో నిలిచినందుకు మహిళా అధికారులు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి మహిళా ఒక రోల్ మోడల్ అని పేర్కొన్నారు. సమాజంలో పురుషులే మహిళా దినోత్సవం నిర్వహించినప్పుడే అసలైన మహిళా దినోత్సవం అని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులను ప్రోత్సహించినప్పుడు మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తారని అన్నారు. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్, కల్చరల్ పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ఉద్యోగులకు అంతర్జాతీ య మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో, కుటుంబ వ్యవస్థలో మహిళలే కీలకమని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో స్త్రీల పట్ల వివక్షను రూపుమాపే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలన్నారు.టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ వరంగల్ జిల్లాల మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. వివిధ పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. వివిధ బాధ్యతలలో ఎంతో ఒత్తిడి ఉండే మహిళా ఉద్యోగులు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మరింత ఉత్సాహన్ని కలగజేస్తాయన్నారు . తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్లో కీలక బాధ్యతల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళా ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, మహిళా అధికారులు నీరజ, అనురాధ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చిట్యాల మార్చి 07 (సాక్ష్యం );** చిట్యాల మండలంలోని తాళ్ల వెల్లంల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేయడం జరిగింది.విద్యాశాఖ మంత్రిగా పరిణీత, ఎమ్మెల్యేగా అజయ్, కలెక్టర్ గా పవిత్ర, డి ఈ ఓ గా శశివర్ధన్, ఎమ్మార్వో గా పూజ, ఎంపీడీవో గా కోమల కుమారి, ఎంఈఓ గా రుత్విక, హెచ్.ఎం గా మమత తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు. తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం అభినందనలు తెలిపి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి శంభయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నక్క స్వప్న, ఉపాధ్యాయులు ఎండి అయూబ్ పాషా, ఎం శ్రీనివాసులు, ఏ ఆంజనేయులు, వి కిరణ్ కుమార్, ఎం లింగారెడ్డి, కె కాటమయ్య, ఏ మౌనిక, పాల్గొన్నారు.


## వికలాంగుల సర్టిఫికెట్ల పరిశీలన



**చిట్యాల మార్చ్ 07(సాక్ష్యం);** చిట్యాల ఎంపీడీవో కార్యాలయం లో శుక్రవారం నాడు వికలాంగుల 2024-25 సం గాను వికలాంగులు కార్పొరేషన్ నుండి ఆన్లైన్ లబ్ధిదారుల నిర్వహణ పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 58 వికలాంగులు పాల్గొన్నారు.సర్టిఫికెట్ల ను ఎంపీడీవో ఎస్ పి జయలక్ష్మి పరిశీలన చేయడం జరిగింది.చిట్యాల మండలంకు వికలాంగులకు ఒక యూనిట్ రావడం జరిగింది యూనిట్ విలువ 50వేల దానికిగాను దరఖాస్తు చేసుకున్న వికలాంగుల సర్టిఫికెట్లు పరిశీలన చేయడం జరిగింది అర్హతలను బట్టి లబ్ధిదారులను సెలెక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ మనోహర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, గుండ్రంపల్లి పంచాయతీ సెక్రటరీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు.

* ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి: ఓర్సు రాజు



**చిట్యాల మార్చి 07(సాక్ష్యం);** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 8 నుండి ఈనెల 10 వరకు కనుల పండగ నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ ఓర్సు రాజ్ కుమార్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నేడు పలహార బండ్లు ఊరేగింపు కార్యక్రమం 9వ తేదీన శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం 10వ తేదీన రథోత్సవము నిర్వహించనున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసాము ఆయన తెలిపారు కల్యాణోత్సవంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దానగుణం కలిగి ఉండాలి



**కోదాడ మార్చి 7 ( సాక్ష్యం)** రంజాన్ నెల ను పురస్కరించుకొని రెండో వార్డు లక్ష్మీపురం కాలనీలో నిరుపేదలను గుర్తించి నిత్యవసర వస్తువులను అందించడం జరిగింది. ఈ మాసంలో నిరుపేదలను గ్రహించి వారికి ఉన్నదాంట్లో వస్తువులు అందించిన వారిలో సంతోషాన్ని కలిగించవచ్చు ప్రతి ఒక్కరూ దానవత్వ గుణం అలవర్చుకుంటే ఆ అల్లాహ్ ఆశీస్సులు శుభాలు కలుగుతాయి అన్నారు. సామాజిక ఉద్యమకర్త సయ్యద్ బషీరుద్దీన్, ఏ రమణమ్మ రెహనా సైదావి మున్ని అబ్దుల్ లతీఫ్ ఖాన్ రవ్య హుస్సేన్ బి కాజా వేగం అన్నపూర్ణ ఆమీన పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీఓ



**కోదాడ మార్చి 7 (సాక్ష్యం)** కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ రామచందర్ రావు శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను ఆయన పరిశీలించారు. పాఠశాల తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులను వివరాలడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సక్రమంగా భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**కోదాడ మార్చి 7 ( సాక్ష్యం)** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కు అధికారులు,ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీవో రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇండ్ల స్థలాల వద్దకు వెళ్లి సుమారు 10 ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుల పోశారు. హౌసింగ్ తాసిల్దార్ వాజిద్ అలీ, ఏఈ మూర్తి,ఎంపీఓ పాండురంగన్న, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంట శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు, సైదులు,పులి రాజారావు, శీను, ప్రసాదు, ఇన్చార్జి కార్యదర్శి రమాదేవి ,ప్రసాద్ రెడ్డి, ఎస్కే హసన్ అలీ, కాలాతెరపి భాగ్యమ్మ, ఆవుల నవీన , ఎస్.కె జావేద్, సత్తెనపల్లి ఉమా, ఆతుకూరి శశికళ, చింత విజయ, బెజవాడ వెంకట రామ, కురుగొండ్ల సుజాత, పులి రాజారావు సోమపొంగి శీను సోమ పొంగి ప్రసాదు ఇన్చార్జి కార్యదర్శి రమాదేవి ప్రసాద్ రెడ్డి ఎస్కే హసన్ అలీ, గాంధీ పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 21మంది ఐపీఎస్‌ల బదిలీలు



వరంగల్ సీపీగా సన్ ప్రీత్ సింగ్
రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఝా

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :**వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝాను రామగుండం పోలీస్ కమిషనర్‌గా సూర్యపేట నుండి సన్ ప్రీత్ సింగ్ ను వరంగల్ సీపీగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్న ఎం. శ్రీనివాసును సీఐడీకి బదిలీ చేయగా ఆయన స్థానంలో వరంగల్ పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్న అంబర్ కిషోర్ ఝాను రామగుండంకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. అదేవిధంగా పెద్దపల్లి డీసీపీగా పనిచేస్తున్న చేతనను తెలంగాణ ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేయగా ఆమె స్థానంలో వెయిటింగ్‌లో ఉన్న నాన్ క్యాడర్ ఎస్పీ పి.కరుణాకర్‌ను బదిలీ చేశారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి.ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూశర్మ, వరంగల్ సీపీగా సన్ ప్రీత్ సింగ్, రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఝా, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య, కరీంనగర్ సీపీగా గౌస్ ఆలం, ఆదిలాబాద్ ఎస్పీగాఅఖిల్ మహాజన్, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, భువనగిరి డీసీపీగా అక్షాన్స్ యాదవ్, సంగారెడ్డి ఎస్పీగా పంకజ్ పరితోష్, సిరిసిల్లా ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్, వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్, మంచిర్యాల డీసీపీగా భాస్కర్, పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్, సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి, సూర్యపేట్ ఎస్పీగా నరసింహా, సీఐడీ ఐజీగా ఎం శ్రీనివాసులు, సీఐడీ ఎస్పీగా రవీందర్ బదిలీ అయ్యారు.

## బీజెపి నాయకులారా! స్థాయికి మించి మాట్లాడితే ఖాబర్దార్ !!

* మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్



**భీమదేవరపల్లి మార్చి :** మంత్రి పొన్నం ప్రభాకర్ పై మండల బిజెపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోని దమ్ముంటే కేంద్రంలో అధికారంలో ఉన్న ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ జిల్లాకు గాని, హుస్నాబాద్ నియోజకవర్గంలో కాని ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.అంతేకానీ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో గెలిచామని, తెలంగాణ కోసం వీర పోరాటం చేసిన మంత్రి పొన్నంపై వ్యంగ్యంగా స్థాయికి మించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి 20వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. మొన్న గెలిచిన గెలుపు బిజెపి పార్టీది కాదని అది బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందానికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీకు దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ రాష్ట్రానికి ఏం చేశారని అన్నారు. రాష్ట్ర మంత్రిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని సందేహం ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలయ్య, మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జెల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు గనవేని కొమురయ్య, బొల్లంపల్లి రమేష్, చిట్కూరి రామచంద్రం సీనియర్ నాయకులు ఎదులాపురం తిరుపతి, గొల్లపల్లి రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షుడు భాష, ఎన్ఎస్ఈ నాయకుడు తాళ్ల అరవింద్ గ్రామ శాఖ అధ్యక్షుడు సయ్యద్ భాష ,గాడిపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో ఆకాశమే హద్దుగా ఎదగాలి




ఎంపీ డా.కడియం కావ్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** మహిళలంతా ఆర్థికంగా బలమైన శక్తిగా ఎదగడంతో పాటు సామాజిక, రాజకీయ అన్నిరంగాల్లో ఆకాశమే హద్దుగా ఉన్నత స్థానాలకు చేరాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు.హన్మకొండలోని వడ్డేపల్లిలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ మహిళ దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యతోనే మహిళా సాధికారిత సాధ్యమని అన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు.అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం.. ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకు పోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పెడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థినిలకు శానిటరీ న్యాప్‌కిన్‌లు అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే గర్భిణిలకు న్యూట్రిషన్ కిట్స్ ను అందించామన్నారు. అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా ఎంపీ కావ్యను కళాశాల అధ్యాపకులు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ సుహాసిని, ఐక్యూఏసి కోఆర్డినేటర్ సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ అరుణ ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాలవిద్యార్థులకు అన్నదానం



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):** వరంగల్ లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల నందు విద్యార్థులకు డబ్బేట మౌనిక పుట్టిన రోజు సందర్భంగా యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యర్యంలో అన్నదానం నిర్వహించారు. వరంగల్ జిల్లా చెందిన డబ్బేట మౌనిక పుట్టిన రోజు సందర్భంగా డబ్బేట మౌనిక - జితేందర్ దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాలలో ఉన్న చిన్నారులకు యువ నేతాజీ ఫౌండేషన్388వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డబ్బేట జితేందర్ - మౌనిక, జొన్నల వనిత, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధితకుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామ యువకుడు పెద్దపులి మహేష్ తల్లిదండ్రులకు ఆక్సిడెంట్ కావడంతో వారిని పరామర్శించి వారికి తనవంతుగా హాస్పటల్ ఖర్చులకు 15000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన శివ్వంపేట మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా . అదేవిధంగా లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల ప్రభాకర్ ఉంటున్నటువంటి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు మొత్తం కాలిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శివంపేట మండల్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకుల కోసం 5000/- రూపాయలు మరియు గ్యాస్ సిలిండర్ ఇవ్వడమే కాకుండా లింగోజిగూడ గ్రామంలో మొదటగా వారికి డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వరాల గణేష్ ,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, గ్రామ సీనియర్ నాయకులు బేస్త కిష్టయ్య ,బొమ్మిడాల ప్రభు, గులయ్యగారి కిష్టయ్య, బెస్తా భద్రయ్య, సండ్ర లక్ష్మయ్య, గుర్రాల బాలేష,బండారి శ్రీనివాస్, బండారి ముత్యాలు, షేక్ అలీ, రాజు, అంజి, సద్దాం శీను బాసంపల్లి నరసింహులు, పెద్దపులి సతీష్ గొల్ల స్వామి గారు, దినేష్ రెడ్డి తలారి హనుమంతు, పిల్లి సుధాకర్, గులేగారి రవి, పిల్లి నరేష్ అందే నర్సింలు, ముస్కురి కన్నయ్య అరుణ్ , చింత శ్రీకాంత్ భవీన్ రెడ్డి, పిల్లి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎంలో క్షతగాత్రులను పరామర్శించిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట మార్చి7 (సాక్ష్యం న్యూస్ ) :** కూలీలతో వెలుతున్న ట్రక్కు బోల్తాపడిన సంఘటనలో బాధిత క్షతగాత్రులను ఎంజీఎం ఆసుపత్రిలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పరామర్శించారు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో గురువారం ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం, పలువురికి గాయాల పాలయ్యారు.చెన్నారావుపేట మండలం జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ వారిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాణోత్ ఈర్య,బానోత్ బుజ్జమ్మ, అంగోత్ రాములమ్మ పేషెంట్లను పరామర్శించారు. మరణించిన భూక్య, సుఖ్య కుటుంబాలను చికిత్స పొందుతున్న కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్లలతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి సంగెం శంకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు జీడిగడ్డ తండ బిజెపి నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు.

సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
శనివారం,8-మార్చి-2025


## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

*బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే
* యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో మహిళా దినోత్సవ వేడుకలు



వరంగల్ ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) సమాజ అభివృద్ధి లో మహిళల పాత్ర కీలకం అని బల్దియా కమిషనర్ అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యు బి ఐ) వారి ఆధ్వర్యంలో హనుమకొండ లోని పాపడమ్స్ కన్వెన్షన్ హాల్ లో శుక్ర వారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి లో అతివల పాత్ర కీలకమని సామాజిక ఆర్థిక రాజకీయ లో మహిళల భాగస్వామ్యం పెరగాలని జీ డ బ్ల్యు ఎం సి శానిటేషన్ విభాగం లో సగం వరకు పారిశుధ్య సిబ్బంది మహిళలే నని కష్టపడి పనిచేస్తూ నగరాన్ని శుభ్రం చేయడం లో ముఖ్య భూమిక పోషిస్తున్నారని బల్దియా తరపున మెప్మా కు చెందిన విభాగం లో సుమారు 1 లక్ష 15 వేల మంది మహిళలు ఎస్ హెచ్ జీ బృందాల్లో సభ్యులు గా ఉన్నారని వారికి ఆర్థిక పరిపుష్టి అందించడానికి ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి కార్యక్రమం లో భాగం గా లోన్ లను అందించి ప్రోత్సాహం అందిస్తున్నామని బ్యాంకర్ లు ప్రస్తుతం లోన్ ల పరిమితి పెంచి అందజేయాలని కోరారు. ఇంతే కాకుండా నగరానికి సంబంధించి మంత్రి ఏం పి తో పాటు వరంగల్ హన్మకొండ జిల్లా ల కలెక్టర్లు కమిషనర్ గా తాను వివిధ విభాగాల్లో ఉన్నతాధికారులు గా మహిళలు వారి సేవలు అందిస్తున్నారని బల్దియా అడ్మినిస్ట్రేటివ్ విభాగం లో కూడా అనేక మంది మహిళలు విధులు నిర్వహిస్తున్నారని పెన్షన్ లకు సంబంధించి ఒంటరి మహిళా వితంతు వృద్ధాప్య పెన్షన్ అందజేతలో సమస్యలు లేకుండా చూడాలని బ్యాంకర్ లకు కమిషనర్ తెలిపారు. అనంతరం జాతీయ ఆర్చరీ క్రీడాకారిణి మన్సూర అసీబా ను కమిషనర్ బ్యాంకు ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోయూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ పలుగుల సత్యం ఏజిఎంలు మహేష్ శ్రీరామ్ ఆగ్రో ఇన్చార్జి జీవన్ కుమార్ ఎల్ డి ఎం రాజు తదితరులు పాల్గొన్నారు

## శుద్ధ అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ సాయినాథ బాల ఆలయంలో ప్రత్యేక పూజలు !

* శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్ద గోని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో.!!



సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రముఖ సంఘ సేవకులు పెద్దగొని జిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ గురు పీఠంలో పాల్గొన శుద్ధ అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ సాయినాథ బాల ఆలయంలో పురుష సూక్త శ్రీ సూక్త అభిషేకపూర్వక షోడశోపచార మహా పూజ చేయడం జరిగింది . అనంతరం అగ్ని ప్రతిష్ట శ్రీ మహాగణపతి అధర్వ శీర్ష హోమము. మన్యుసూక్త పురుష సూక్త శ్రీ సూక్తహవనము. శ్రీ దత్తాత్రేయ మూల మంత్ర త్రిశతి హోమము. శ్రీ సాయినాథ మూల మంత్ర హోమము పూర్ణాహుతి మంగళ నీరాజనం మంత్రపుష్పం అర్చకులు వామన్ శర్మ, వంశీకృష్ణ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు . భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బరమేష్ గుప్తా ,శివంపేట మండల సంఘ సేవకులు, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త, మాజీ జెడ్పిటిసి ఉమా లక్ష్మీకాంతం, శివంపేట గ్రామ మాజీ సర్పంచ్, పత్రాల శ్రీనివాస్ గౌడ్, బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్, మండల బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపేట యాదగౌడ్, గూడూరు గ్రామ మాజీ సర్పంచ్, స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చర్యలు చేపట్టాలి

హనుమకొండ జిల్లా
కలెక్టర్ ప్రావీణ్య



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులలో వాటికి పేమెంట్ జరిగి ప్రక్రియ పూర్తయ్యే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ల ప్రక్రియ పై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి మున్సిపల్, కుడా, జిల్లా పం చాయతీ,తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్, కుడా, జిల్లా పంచాయతీ శాఖల లో ఇప్పటి వరకూ పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పెండింగ్ కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు ఎన్ని బృందాలను ఏర్పాటు చేశారని,దరఖాస్తుల పరిశీలనలో ఎదురవుతున్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని వార్డు కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా ఎల్ఆర్ఎస్ పేమెంట్ పై ప్రచారం జరగాలన్నారు. కుడా పరిధిలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ఎంపీవోలు చర్యలు చేపట్టాలని, పేమెంట్ జరిగిన రెండు రోజుల్లో ఎల్ -1 దశ నుండి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం జిల్లాలో తాగునీటి సరఫరాపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా లోని గ్రామాలు, ఆవాసాలు సరిపోను తాగునీరు అందుతుందా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్, పరకాల మున్సిపల్ తో పాటు గ్రామాలు ఆవాసాల్లో తాగునీరు సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు.తాగునీటి సరఫరాకు సంబంధించి సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. ఈ వేసవిలో రానున్న రెండు మూడు నెలల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన ప్రణాళికలతో నీటి సరఫరా చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ మల్లేశం, కుడా పిఓ అజిత్ రెడ్డి, సిపిఓ రవీందర్ రడేకర్, డీఎల్పిఓ గంగ భవాని, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా శిబిరంలో తెలంగాణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రతిభ



సాక్ష్యం న్యూస్,సదాశివపేట: సంగారెడ్డి జిల్లా.కేంద్ర మానవ వనరులు మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహకారముతో ఒడిస్సా లోని బర్హంపూర్ విశ్వవిద్యాలయంలో ఒడిస్సా ఉన్నత విద్యాశాఖ మరియు ఒడిస్సా ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టరేట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరంలో సాంస్కృతిక విభాగంలో తెలంగాణ వాలంటీర్లు ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర కాంటినెంట్ లీడర్ మరియు తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఈనెల మూడవ తారీకు నుండి బర్హంపూర్ విశ్వవిద్యాలయంలో జాతీయ సమైక్యత శిబిరము జరుగుచున్నదని ఎట్టి శిబిరంలో 6 మందితో కూడిన తెలంగాణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందము పెయింటింగ్, రంగోలి క్లాసికల్ డాన్స్ లతోపాటు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ బోనాల కు సంబంధించి గ్రూప్ డాన్స్ లో ప్రతిభ కనబరిచినందుకు తెలంగాణ రాష్ట్ర బృందానికి ప్రత్యేక అభినందనలతో పాటు మొదటి బహుమతి లభించడం తెలంగాణకే గర్వకారణం అని తెలిపినారు.ఈ జాతీయ సమైక్యత శిబిరంలో దేశము లోని 15 రాష్ట్రాలతో పాటు ఒడిస్సా లోని 20 కి పైగా విశ్వవిద్యాలయాలు,210 మంది వాలంటీలతో ఈ జాతీయ సమైక్యత శిబిరము కొనసాగుచున్నదని ఈ శిబిరంలో భిన్నత్వంలో ఏకత్వము లక్ష్యముతో వివిధ రాష్ట్రాలు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని ఆ సాంస్కృతిక కార్యక్రమాలలో తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు రావడం చాలా సంతోషకరమని తెలిపినారు.ఈ జాతీయ సమైక్యత శిబిరంలో తెలంగాణ రాష్ట్రము నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వివిధ కళాశాలలకు చెందిన ఎం. రవీందర్ , బీఎస్సీ ద్వితీయ, వివేకానంద డిగ్రీ కాలేజ్, విద్యానగర్,ఉదయ్ కిరణ్, బీఎస్సీ మొదటి సంవత్సరము, సైఫాబాద్ డిగ్రీ కళాశాల, బలరాం, బీకాం తృతీయ, జిడిసి ఇబ్రహీంపట్నం, త్రిష, బీఎస్సీ తృతీయ, వివేకవర్ధిని డిగ్రీ కళాశాల, వైష్ణవి, బీఎస్సీ తృతీయ, వర్గల్ డిగ్రీ కళాశాల, శిరీష, బీకాం ప్రథమ, జి డి సి మల్కాజ్గిరి పాల్గొంటున్నారని, తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డికి చెందిన డాక్టర్ జగదీశ్వర్ కాంటినెంట్ లీడర్గా వ్యవహరిస్తున్నారని తెలిపినారు. ఈ జాతీయ సమైక్యత శిబిరము యొక్క ప్రత్యేక లక్ష్యము భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడమే కాకుండా ప్రపంచానికి భారతదేశ ఐక్యతను చాటి చెప్పడం అని ఇటువంటి శిబిరంలో సంగారెడ్డి నుండి తారా కళాశాల అధ్యాపకునికి కాంటినెంట్ లీడర్ గా తెలంగాణ బృందానికి ఎంపిక చేయడము కళాశాలకు గర్వకారమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపినారు. అదేవిధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ గారు తమ ఎన్ఎస్ఎస్ బృందము జాతీయస్థాయిలో తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను చాటి చెప్పి తమ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపును తీసుకొని రావడము చాలా సంతోషకరంగా ఉందని తెలిపినారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి




గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్ జీతాలు చెల్లించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నారాయణఖేడ్ ఆర్డీవో కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా చేసి ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కార్మికులు పది మరియు పదీ గెను సంవత్సరాల నుండి చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా కుటుంబం పోషణ భారమైందని అన్నారు అధికారంలోకి రాక ముందు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో జిపి కార్మికులు లేకపోతే అశుభ్రం ఏర్పడుతుందని వారితోనే గ్రామాలు అద్దంల మెరుస్తున్నాయని మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి 18 వేల జీతం చేస్తామని అన్నారు అలాగే ఎవరికి సంబంధం లేకుండా జీతాలు నేరుగా కార్మికుని అకౌంట్లో పడేవిధంగా ప్రభుత్వం చేయబోతుందని హామీ ఇచ్చారు ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం సిగ్గుచేటు అని అన్నారు అలాగే కార్మికులు మరణిస్తే వారికి మట్టి ఖర్చులు 50,000 ఇవ్వాలని అలాగే వయసు రిత్యా కార్మికులను తొలగిస్తే గ్రామసభ పెట్టి తీర్మానం చేసి ఆ కుటుంబంలో ఉద్యోగం వర్తింప చేయాలి అలా చేయకుండా ఇష్టం వచ్చిన వారికే పెట్టుకుంటున్నారని అలాగే గతంలో పంచాయతీలో కారోబార్ వ్యవస్థ ఉండేదని ఇప్పుడు అవి వ్యవస్థ తీసివేసి మల్టీపర్పస్ విధానం తీసుకురావడం జరిగింది కొన్ని గ్రామాల్లో కార్యదర్శులు విధులకు సక్రమంగా హాజరు కాకుండా కారోబార్ వ్యవస్థ కొనసాగిస్తున్నారని అన్నారు దీంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు కొన్ని గ్రామపంచాయతీలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆన్లైన్ నుండి పేరు తీసివేయడం జరుగుతుందని దీంతో కొంతమంది మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు ఉదాహరణకు ఈరోజు కంగ్టి గ్రామపంచాయతీ లో ఒకే పేరుతో ఉన్న ఇద్దరు శంకర్ కార్మికులు గా పనిచేస్తున్నారు దీంతో కార్యదర్శి శ్రీ శంకర్ ని తొలగించడంతో అలిగి శంకర్ నన్ను తీసివేశారని నేపంతో ఆత్మహత్య చేసుకున్నాడని కొన్ని ఆరోపణలు రావడం జరిగింది అలాగే రెగ్యులర్గా జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ కార్మికులు అప్పులు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు ఇది కూడా వారిపై ప్రభావం చూపిస్తుందని కావున కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సతీష్ శివరాజ్ కార్మికులు బాలప్ప నర్సింలు ఎల్లయ్య సంజీవులు అంజయ్య మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలి

*సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్




**కాజీపేట మార్చి7(సాక్ష్యం న్యూస్ ):** దేశంలో మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టి, మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాజీపేటలోని సోమిడీ నుండి రైల్వే స్టేషన్ వరకు సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క సోషలిస్టు వర్గ దృక్పథాన్ని మరుగునపరిచి,వ్యాపార సంస్కృతి పెంచుతున్నారన్నారు. ప్రస్తుతం భారతదేశంలో మహిళలు చాలా దారుణమైన పరిస్థితుల మధ్య మహిళా దినోత్సవాన్నిజరుపుకుంటున్నారన్నారు. శ్రామిక మహిళల హక్కులపై వివక్ష దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. నిత్యవసర వస్తువుల సేవల భారాలు ప్రజలపై పడుతున్నాయని బిజెపి ప్రభుత్వం ఆహార పదార్థాలపైన జీఎస్టీ అవసరమైన మందులు మరియు పెట్రోలియం ఉత్పత్తుల ధరలపైన నియంత్రణ ఎత్తివేయడం వల్ల సామాన్య ప్రజల రోజువారి ఖర్చులు భారీగా పెరిగాయన్నారు. వ్యవసాయ సంక్షోభం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వలసలు భారీగా పెరగడంతో మహిళలు అప్పులపాలవుతున్నారని ప్రైవేటు మైక్రో ఫైనాన్సింగ్ వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
దేశంలో దాదాపు 70 శాతం మంది మహిళలు నిరుద్యోగులు ప్రమాదకరమైన స్వభావం కలిగిన పనుల్లో ఎక్కువగా పనిచేస్తున్నారని దీనితోపాటు ఎటువంటి వేతనాలు చెల్లించని పనులలో మహిళల వాటా పెరుగుతుందని అంగన్వాడీ,ఆశ,మధ్యాహ్నం భోజనం,మున్సిపల్ జాతీయ ఆరోగ్య మిషన్ మొదలైన కేంద్ర పథకాలలో పనిచేసే కార్మికులలో అత్యధికులు మహిళలే ఉన్నారని వీరిని బిజెపి ప్రభుత్వం కార్మికులుగా గుర్తించడం లేదని కనీస వేతనాలు అమలు చేయడం లేదని గౌరవేతనం పారితోషికాల పేరుతో శ్రమదోపిడి చేస్తున్నారని రమేష్ మండిపడ్డారు. ఈకార్యక్రమంలో అరికిల్ల వెంకటస్వామి విద్యాసాగర్ సుధాకర్ హంస సువర్ణ రమా రేణుక రాయల కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే శరణ్యం



ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట మార్చి7(సాక్ష్యం న్యూస్ ) :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, పాలకుల ఎన్నికల హామీల అమలుకై, పోడు రైతులకు అటవీ హక్కుపత్రాలకై ప్రజా ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో ఎంసీపీఐ (యు)పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న పేద మధ్యతరగతి ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాకపోగా పెట్టుబడిదారుల కార్పొరేట్ శక్తుల ఆస్తులు వందల రెట్లు అధికంగా పెరిగాయని దేశ సంపద వనరులు దోచుకునే విధంగా పాలకులంతా అదే పనిలో ఉన్నారన్నారు. ఆకలి దారిద్రం నిరుద్యోగం ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని దీనికి తోడు ప్రజల మత బలహీనతలను ఆసరా చేసుకొని విభజించు పాలించు అనే విధంగా దేశ సమైక్యత సమగ్రతను విచ్చిన్నం చేసే విధంగా మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం అన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ప్రజలను భ్రమలకు ఆశలకు గురిచేసి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా పాలన సాగిస్తున్నారని పోరాడే వ్యక్తులు శక్తులను అప్రజాస్వామికంగా అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి హింసను ప్రేరేపించుటకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం పోడు వ్యవసాయమే జీవనాధారంగా జీవిస్తున్న రైతులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారనిఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలకతీతంగా ప్రజలను చైతన్యపరిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల హామీల అమలు కోసం ఉద్యమించాల్సిన కర్తవ్యం ఎర్రజెండాపై ఉందని అందు కోసం కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు గనపాక నర్సయ్య రాఘవరావు గోపాల్ లక్ష్మి యాకయ్య గంగాధర నర్సయ్య జి ఎల్లమ్మ రాజేందర్ రామా తదితరులు పాల్గొన్నారు.



### పలు కుటుంబాల పెండ్లిలకు ఆర్థిక సాయంతో పాటు పుస్తె మట్టెలు అందజేసిన సంఘ సేవకులు.!

* తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

**సాక్ష్యంన్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట పోచయ్య కూతురు వివాహానికి 5000 లు , బొజ్జ తండాకు చెందిన మాలోత్ రాం సింగ్ కూతురు వివాహమునకు 5000 లు శివంపేట మండల సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సాయం అందజేశారు. వీటితోపాటు అల్లిపూర్ గ్రామానికి చెందిన పంబండ సాయిలు కూతురు వివాహమునకు పెద్ద అన్నయ్య అయి పుస్తె మెట్టెలు బహుకరించారు. అల్లిపూర్ గ్రామానికి చెందిన దాకూరి రాములు అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి పరామర్శించి 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పబ్బమహేష్ గుప్త మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు పార్టీలకు అతీతంగా అవసరమైన నిరుపేద కుటుంబాలకు నన్ను నమ్మి వచ్చిన కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ ఆర్థిక సహాయం అందజేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో శివంపేట్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, పైనం యాదగిరి, పిలుట్ల గ్రామానికి చెందిన యువ నాయకుడు పిల్లి మధు, తాళ్ల రామకృష్ణ గౌడ్ పాంబండ శీను మీనే నాగరాజ్, ఉదయ్,తాజా మాజీ సర్పంచ్ బానోత్ రాజు , గ్రామ శాఖ రాజు నాయక్, శివంపేట్ పైనం యాదగిరి, మెగావత్ జగన్, బద్దు, గోపి, మెగావత్ బీమా, మాలోత్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్!!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండలం లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల భూమయ్య కుమారుడు మాల ప్రభాకర్ నివసిస్తున్న ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు సేవ రత్న అవార్డు గ్రహీత,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ వారిని పరామర్శించి 50 కేజీల బియ్యం 2 నెలలకు సరిప డా నిత్యవసర సరుకులు అందజేశారు . అలాగే మాల ప్రభాకర్ కొత్త ఇంటి నిర్మాణం ప్రారంబిస్తే ఇటుక మరియు సిమెంటు పూర్తి సహాయం అందజేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాకు తోచిన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పరు . ఈ కార్యక్రమంలో లింగోజిగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొంతి సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ దొంతి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నపురం నరసింహులు బండారి కిష్టయ్య బండారి ముత్తయ్య బండారి ఎల్లయ్య బండారి శ్రీనివాస్ గారు సంద్ర లక్ష్మయ్య గుర్రాల గణేష్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు గుల్లయ్య గారి కిష్టయ్య బండారి సాయి కిరణ్ గారు డాక్టర్ సుదర్శన్ మద్దూరి సత్తయ్య కానుకుంట నర్సింలు పిల్లి సత్తయ్య పిల్లి మధు గాండ్ల దాసు. బబ్బురి ప్రవీణ్. గుల్లయ్య గారి మధు .బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు బిజిఆర్ యువసేన సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దాసరి మల్లయ్య సేవలు మరువలేనివి



**(సాక్ష్యం న్యూస్) మార్చి 07తొర్రూరు** ప్రతినిధి స్వాతంత్ర సమరయోధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి మల్లయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ బ్లాక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ అన్నారు. గురువారం రాత్రి అనారోగ్యంతో దాసరి మల్లయ్య మృతిచెందగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. తొర్రూరులో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అన్నారు. అనేకమంది కాంగ్రెస్ నాయకులను తయారు చేశాడని, ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీ మరువలేదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, ఏఎంసి డైరెక్టర్ కంచర్ల వెంకటాచారి, నాయకులు గుండాల నర్సయ్య, వెంకన్న యాదవ్, రామ్మూర్తి యాదవ్,గూడెల్లి రామచంద్రయ్య, కృపాకర్ రాజు,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, భూతం భరత్, చిట్టిమల్ల మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత!

సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ !!

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన మాల భూమయ్య కుమారుడు మాల ప్రభాకర్ నివసిస్తున్న ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు సేవ రత్న అవార్డు గ్రహీత,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ వారిని పరామర్శించి 50 కేజీల బియ్యం 2 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు . అలాగే మాల ప్రభాకర్ కొత్త ఇంటి నిర్మాణం ప్రారంబిస్తే ఇటుక మరియు సిమెంటు పూర్తి సహాయం అందజేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నాకు తోచిన సహాయ సహకారాలు అందిస్తానని చెప్పరు . ఈ కార్యక్రమంలో లింగోజిగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొంతి సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ దొంతి లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నపురం నరసింహులు బండారి కిష్టయ్య బండారి ముత్తయ్య బండారి ఎల్లయ్య బండారి శ్రీనివాస్ సంద్ర లక్ష్మయ్య గుర్రాల గణేష్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు గుల్లయ్య గారి కిష్టయ్య బండారి సాయి కిరణ్ డాక్టర్ సుదర్శన్ మద్దూరి సత్తయ్య కానుకుంట నర్సింలు పిల్లి సత్తయ్య పిల్లి మధు గాండ్ల దాసు. బబ్బురి ప్రవీణ్. గుల్లయ్య గారి మధు .బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు బిజిఆర్ యువసేన సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ ప్రాథమిక ఆరోగ్యలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 7 సాక్ష్యం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య లో క్షయ (టీబి )వ్యాధి నిర్ధారణ కొరకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు, జ్వరం ఉన్న వారి నుండి మండలం లో ఉన్న గ్రామాల నుండి తేమడా (కళ్లే )54 శాంపిల్స్ తీసుకొని రావడం జరిగిందని వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబి నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స మరియు రూపాయలు 500 పరితోశకం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ పరిధిలో 42 మందికి ప్రతి నెల టీబి మందులు ఇవ్వడం జరుగుతుందని,అదేవిదంగా మండలం లో టీబి ని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపెర్వైసోర్ సుదర్శన్, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత లక్ష్యంగా పురోగమించాలి



**వేములపల్లి మార్చి07 సాక్ష్యం** మహిళా సాధికారత లక్ష్యంగా పురోగమించాలి మహిళా సాధికారత లక్ష్యంగా మహిళలందరూ అన్ని రంగాల్లో పురోగమించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో 8వ తేదీ నిర్వహించే మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను శాలువులతో సన్మానించి, మొమెంటో ను అందించారు. అనంతరం మాట్లాడు తూ మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అన్ని రంగాలలో ముందుకు రాణిస్తూ ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. మహిళలను చిన్నచూపు చూడవద్దని, మహిళలను గౌరవించిన చోట శుభాలు వర్ధిల్లుతా యన్నారు. ఆడపిల్లలను అన్ని రంగాల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. వంటింటి నుండి మొదలు పెడితే అంతరిక్షం వరకు మహిళా శక్తి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జిగపు పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మజ్జిగపు సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శేఖర్ ,మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్ రావు, గౌరు శ్రీనివాస్, సైదులు, నాగలక్ష్మి, మట్టమ్మ, సంధ్య, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల రామచంద్రం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



సాక్ష్యం న్యూస్ డిస్టిక్ బ్యూరో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ మనుమడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా విషయం తెలిసి వారి అకాల మరణం పట్ల ప్రఘాడ సానుభూతిని తెలియజేశారని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు అన్నారు.మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రామచంద్రం కుటుంబ సభ్యులు, వారి కుటుంబసభ్యులు చిట్యాల శ్వేత సంపత్ లను పరామర్శించారు. మనో ధైర్యాన్ని కల్పించారు. రామచంద్రం పాలకుర్తి గ్రామ సర్పంచ్ గా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతర శ్రామికుడని, ఐలమ్మ పోరాట పటిమతో పేద ప్రజలకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తుది శ్వాస వరకు పేదల పక్షాన అండగా నిలిచిన రామచంద్రం మృతి బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, డీసీసీ జనరల్ సెక్రటరీ వంగాళ మల్లారెడ్డి, ఘట్కేసర్ మండల అధ్యక్షులు మహేశ్ గౌడ్,జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జిల్లా నాయకులు శివరాత్రి కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి క్రాంతి ,చిక్కుడుకు వెంకటేష్,విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు ప్రకాశ్ ,వెంకట్,ప్రభాకర్,రఘు,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కుల సాధనకై ఉద్యమించాలి

*** ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**
*** సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 7 సాక్ష్యం న్యూస్:** మహిళలు హక్కుల సాధనకై ఉద్యమించాలని, మహిళల కోసం ఎన్ని చట్టాలు ఉన్న దానిని అమలు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలో స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న హాజరై వారు మాట్లాడుతూ అంత అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆనాడు మహిళలు అనుభవిస్తున్న సమస్యలకు వ్యతిరేకంగా ఓటు హక్కు కలిగించాలని పనిగంటలు తగ్గించాలని సిహెచ్ స్వేచ్ఛ స్వతంత్రం కావాలని కనీస వేతనం అమలు కావాలని తదితర సమస్యలపై మహిళలంతా ఏకమై కొట్లాడిన రోజే ఈరోజు మనం జరుపుకున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని వారన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదర్శంగా తీసుకొని కార్మిక సమస్యల పట్ల సమస్యల పరిష్కారం కై మనందరం పోరాటంలో ముందుండాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, కలమ్మ రమ రజిని సువర్ణ జిల్లా సీనియర్ నాయకురాలు ఎం రాములమ్మ, పుష్ప, గుమ్మడి లలిత, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వడ్లకొండ ఉపేంద్ర ఆసియా సునీత శైలజ అయినాల విజయ, బిల్డింగ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, జామ్మూర్తి అలవాల మల్లేశం సుంకర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ దంతాలపల్లి లో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ పై అవగాహన కార్యక్రమం




**(సాక్ష్యం న్యూస్) మార్చి 07 దంతాలపల్లి ప్రతినిధి :** స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు టి.మంజుల గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షతన వహిస్తూ గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్ పై విద్యార్థులకు అవగాహన తెలియ పరచడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక మహిళా కానిస్టేబుల్ స్వాతి మాట్లాడుతూ. .బాలిక లకు చైల్డ్ సేఫ్టీ,ఎంపవర్మెంట్,విద్య,చైల్డ్ అబ్యూజింగ్,సైబర్ క్రైమ్,గుడ్ టచ్,బాడ్ టచ్ మొదలగు వాటిపై అవగాహన తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జిసిఈఓ ఇన్చార్జి బి.కవిత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**హనుమకొండ**
**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** బాలికలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలఆవరణ లోని హనుమకొండ జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునీతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఫ్లోరెన్స్ నైటింగెల్ చిత్రపటానికి కలెక్టర్ ప్రావీణ్య, డాక్టర్ రాంకుమార్ రెడ్డి, సునీత పూల మాల వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అమ్మాయిలు పట్టుదలతో ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. బాలికలు ఆత్మస్థైర్యంతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. విద్యార్థినుల చదువులు, ఉద్యోగాల్లోనూ ముందు నిలవాలన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తాను ఢిల్లీకి వెళ్లి సివిల్స్ కోచింగ్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత సేవలు అందించే వృత్తులలో నర్సింగ్ ఒకటని, క్లిష్ట పరిస్థితుల్లోనూ సేవలందించడంలో నర్సుల సేవలు ఎంతో ప్రాముఖ్యమైన వని అన్నారు. మహిళా దినోత్సవం నేపథ్యంలో కళాశాల విద్యార్థినులు అద్భుతంగా నృత్యాలు చేశారని, మహిళా దినోత్సవ ఏర్పాట్లు చాలా బాగున్నాయని అన్నారు. కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు శక్తిమంతులు, ధైర్యవంతులు అని అన్నారు. మహిళలు ఎంతోమంది ప్రపంచ వ్యాప్తంగా భిన్న రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.పురుషులతో సమానంగా మహిళలు వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమేనని అన్నారు.నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు వివిధ రంగాలలో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని అన్నారు. విద్యార్థినులు ఉన్నత స్థానం సాధించాలని ఆకాంక్షించారు. మహిళా దినోత్సవ నేపథ్యంలో కళాశాల విద్యార్థినులు స్పందిస్తూ తమ తల్లినే స్ఫూర్తి అని పేర్కొన్నారు.తాము జీవితంలో లక్ష్యం చేరేందుకు తల్లి ప్రోత్సాహంతో ముందుకు సాగేలా స్ఫూర్తినిస్తుందన్నారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.మహిళా దినోత్సవం నేపథ్యంలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులు మహిళల గొప్పదనం తెలియజేస్తూ ప్రదర్శించిన నృత్యాలు కేరింతలు పెట్టించాయి.నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుంది

*** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి,**
*** సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలి,**
*** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిమార్చి 7 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు జరిగాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవం ప్రారంభించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూమహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని.విద్య ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందనిమహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, లు మాట్లాడుతూ సమాజం,కుటుంబంనిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు, కృత్రిమ మేధస్సు, డిజిటల్ రంగాలలో మరింత ప్రోత్సాహం అవసరమని అన్నారు,వేడుకలకు హాజరైన డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి, డి ఎ వో విజయనిర్మల, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, షీ టీమ్స్ సబ్ ఇన్స్పెక్టర్ సునంద, సిడబ్ల్యుసి మెంబర్ పి.అశోక్, జయశ్రీ, లక్ష్మి, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, కమలాదేవి,తదితరులు మహిళా సాధికారత అభివృద్ధిపై మా ట్లాడారు, ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రమాదం ఏదైనా ప్రాణ రక్షణ ఇక్కడే..!





*** అత్యవసర సర్జరీల్లో అగ్రగామి శ్రీ కృష్ణా హాస్పిటల్**
*** డాక్టర్ రమేష్ కళ్యానపు ఎం.ఎస్,జనరల్, మరియూ లాప్రోస్కోపిక్, ఎండోక్రైనాలజీ సర్జన్,**

ఖమ్మం జిల్లా ప్రతినిధి : జనరల్ మరియు లాప్రోస్కోపిక్, ఎండోక్రైనాలజీ ,సర్జరీ, గైనకాలజీ,న్యూరో, మరియూ యూరాలజీ, ల విభాగంలో ఖమ్మం జిల్లాలోని శ్రీ కృష్ణ హాస్పిటల్ అగ్రగామిగా ఉంటూ అద్భుతమైన అత్యున్నతమైన వైద్య సేవలు అందిస్తున్నదని ప్రముఖ జనరల్ మరియూ లాప్రోస్కోపిక్,ఎండోక్రైనాలజీ సర్జన్ డాక్టర్ రమేష్ కళ్యానపు అన్నారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణా హాస్పిటల్ లో అనేక రకాల సర్జరీలు మరియూ అనేక రకాల ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర సేవలు అందిస్తూ సురక్షితమైన సర్జరీలకు కేరాఫ్ అడ్రస్ గా శ్రీ కృష్ణ హాస్పిటల్ నిలుస్తుందని డాక్టర్ రమేష్ తెలిపారు. అంతేకాకుండా నిరుపేదలకు అందుబాటు ధరలతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని తమ హాస్పిటల్ లో స్త్రీ మరియు ప్రసూతి వైద్య సేవలు సైతం అందుబాటులో ఉన్నాయని అన్నారు. వివిధ కారణాలతో హాస్పిటల్ కి వచ్చే రోగులకు అవసరమైన వైద్య సేవలను అతి తక్కువ ధరకే అందిస్తున్నామని తెలిపారు ముఖ్యంగా శరీరంలో కణితులు, గడ్డలు పుండ్లు, అపెండిసెక్టమి,హిస్టెక్టమి, సెక్షన్ హెర్నియా, హైడ్రోసిల్, ఫైల్స్, మరియు జీర్ణాశయ సమస్యలు, గైనకాలజీ, ఎండోక్రైనాలజీ సమస్యలకు శస్త్ర చికిత్సలు హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. అంతేకాకుండా పాయిజనింగ్, తేలు, లేదా పాముకాటు, కామెర్ల సమస్యలు, లివర్, సమస్యలు ఇతర సమస్యలకు శ్రీ కృష్ణా హాస్పిటల్ లో అత్యాధునిక వైద్యం కలదని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నిమిషాల వ్యవధిలో బంగారంపై ఋణం

**-గోల్డ్ చెకింగ్ మిషన్ ను ప్రారంభించిన సీఈఓ&యం డి ఎంవి రావు.**




**వరంగల్ ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ )** ఆపద సమయంలో బంగారాన్ని బ్యాంకులో పెట్టుకొని త్వరగా డబ్బులు తీసుకునే కష్టమర్ల కోసం సువర్ణ అవకాశాన్ని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పిస్తుందని బ్యాంక్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ ఏంవి రావు అన్నారు. శుక్రవారం వరంగల్ కొత్తవాడలోని సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంకులో నూతన గోల్డ్ లోన్ మిషన్ ను అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్యాంకుకు వచ్చే కష్టమర్ల సౌకర్యం కోసం దేశంలో మొట్ట మొదటిసారిగా అది తెలంగాణలోనీ వరంగల్ లో ప్రథమంగా ప్రారంభించడం జరిగిందని, ఈ అవకాశాన్ని బ్యాంకులో గోల్డ్ పెట్టుకునే కష్టమర్ లు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. బ్యాంకు లో గోల్డ్ లోన్ కోసం వచ్చే కష్టమర్లు ఇక నుండి గంటల సమయం వేచి చూసే అవసరం లేదని, నిముషాల వ్యవధి లోనే రుణం తీసుకుని అవకాశం కల్పిస్తున్నట్లు అయన తెలిపారు. కార్యక్రమం అనంతరము వరంగల్ బస్టాండ్ ఏరియాలోని ఎం కె నాయుడు హోటల్లో బ్యాంకు కష్టమర్ల సమావేశంలో ప్రత్యేకంగా పాల్గొని.. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న వివిధ పథకాలను ఈ సందర్భంగా ఆయన పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ లు వివేక్ కుమార్, ధారా సింగ్ నాయక్, రీజినల్ మేనేజర్ వి .కృష్ణమోహన్, బ్రాంచ్ మేనేజర్ గోపీనాయక్, మహిళా సంఘాల ప్రతినిధులు, బ్యాంకు కష్టమర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో అకస్మికతనికి ఏబిసిడిఓ శ్రీనివాసరావు

**యు ఎస్ ఎఫ్ ఐ వీరబాబు ఆధ్వర్యంలో**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 7 సాక్ష్యం న్యూస్** మరిపెడ మండలంలో వివిధ ప్రభుత్వ బిసి బాయ్స్ గర్ల్స్ హాస్టల్లో ఏ బి సి డి ఓ శ్రీనివాసరావు ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేసిందని శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు రాష్ట్ర ప్రభుత్వం కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని బీసీ హాస్టల్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన భోజనం అందిస్తుంది విద్యార్థులు పట్టుదలతో చదవాలని విద్యార్థులకు సూచించారు అనంతరం వార్డెన్ లతో మాట్లాడుతూ శ్రీనివాసరావు విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం అందించాలని వార్డులకు సూచించారు అనంతరం పరిసరాలు పరిశీలన చేశారు యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదవాలి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం నూతన మెనూ అమలు చేయడం అర్హనీయమని వారు అన్నారు ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజలో ఉన్నప్పటికీ విద్యార్థులను చిన్న చూపు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం మంచి మెనూని అమలు చేసిందని వీరబాబు కొనియాడారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద ఉన్న నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకొని హాస్టల కోసం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు విద్యార్థులు మీద తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎవరి కాళ్ళ మీద వాళ్లు బతకాలని ప్రతి ఒక్కరూ పాస్ అవ్వడంతో పాటు ఈ జిల్లాలో మొదటి స్థానంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరిట్ సాధించాలని వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో వార్డెన్లు ఉమాకర్ ఈశ్వరమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం



కరీం నగర్ జిల్లా : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు ఉన్నతాధికారులను బదిలీ చేసింది కరీంనగర్ నూతన పోలీస్ కమిషనర్ గా అదిలాబాదులో పనిచేస్తున్న గౌస్ అలము ను నియమించారు ఇప్పటివరకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్న అభిషేక్ మహంతి కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ విభజనలో భాగంగా కేటాయించడంతో ఆంధ్రప్రదేశ్ డిజిపి కి రిపోర్ట్ చేయాల్సి ఉంది. ఇప్పటికే కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసినప్పటికీ కేంద్ర ఎన్నికల నియమా వళి అమలులో ఉండడంతో ఇప్పటివరకు అభిషేక్ మహంతి కరీం నగర్ పోలీస్ కమిషనర్ గా కొనసాగారు.

# ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో ఘనంగా ఇఫతార్ పార్టీ



**నారాయఖేడ్ మార్చ్ 7 (సాక్ష్యం న్యూస్)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో ఈ రోజు ఉపవాసం ఉన్న ముస్లిం, ముస్లిమేతర విద్యార్థులకు పాఠశాల సిబ్బంది డాక్టర్ పద్మ గారి ఆధ్వర్యంలో ఇఫతార్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది, వారికి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఏ ఖాదర్, వార్డెన్ ఇబ్రహీం, జాకీర్, డాక్టర్ పద్మ, వాజిద్, రమేష్, ప్రసాద్, అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలీల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తే ఖబడ్దార్

***ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న సంఘమే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీ.ఆర్.పి.ఎస్)**
***తప్పుదోవ పట్టించే కుట్రదారులకు హెచ్చరిక మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వేముల వెంకన్న**

**(సాక్ష్యం న్యూస్) మార్చి 07 దంతాలపల్లి ప్రతినిధి** పద్మశాలీల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర పద్మశాలీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న అన్నారు.శుక్రవారం నెల్లికుదురు మండల కేంద్రంలోని అమూల్య వేడుకల మందిరంలో జిల్లా పద్మశాలీ సంఘం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో పద్మశాలీయుల్లో ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి పద్మశాలి కులంలోనే కొన్ని శక్తులు కుయుక్తులు పన్నుతున్నాయని అన్నారు.రాష్ట్ర,జిల్లా సంఘం మాదే అని ఈనెల 9న పద్మశాలి 8వ మహాసభ అని పద్మశాలీలను అయోమయానికి గురిచేస్తూ కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.కులాల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి వారిని మండలాలకు రానివ్వద్దని,ఎదుర్కోవాలని సూచించారు.ఎవరో నలుగురు వ్యక్తులు మాకు మేమే అధ్యక్షులమని ప్రకటించుకుని ఒకే కులంలో రెండు సంఘాలు పెట్టి విచ్ఛిన్న కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.మొదట మీ పక్షాన ఎంత మంది ఉన్నారో తేల్చి మండలాలల్లో ప్రజాస్వామ్య బద్ధంగా కమిటీలు వేసుకుని గెలిచిన తర్వాతే జిల్లాలో తిరగాలని హితవు పలికారు.విభజించి పాలించ వద్దని,పెత్తనం,పదవుల కొరకు ఇలాంటివి చేయవద్దని ఒకే సంఘంలో ఉండి పద్మశాలీల అభ్యున్నతి కొరకు పాటు పడాలని కోరారు.ఈనెల 09న జరగబోయే పద్మశాలి మహాసభకు వెళ్ళవద్దని జిల్లా సంఘం తీర్మానించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ,కోశాధికారి పెండెం రమేష్,రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, శ్రీరాములు, యాదగిరి, మహిళా అధ్యక్ష కార్యదర్శులు,మరిపెడ మండలం తానం చెర్ల గ్రామ మాజీ సర్పంచ్ దిగిజెర్ల శ్వేత,ఇనుగుర్తి మండల మహిళా అధ్యక్షురాలు హైమావతి,వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు,అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ సుధాభాస్కర్‌కు పితృవియోగం

**-నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

హైదరాబాద్ బ్యూరో,మార్చి 07(సాక్ష్యం న్యూస్): నవ తెలంగాణ ఎడిటర్ ఆర్. సుధా భాస్కర్ తండ్రి, మాజీ వెయిట్ లిఫ్టర్, ఇన్సూరెన్స్ యూనియన్ మాజీ నేత ఆర్. జనార్ధన్ రావు (93) శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ గాంధీనగర్‌లోని తన స్వగృహంలో అనారోగ్యంతో



కన్నుమూశారు. ఆయనకు సతీమణి ఆర్. ఇంద్రావతి, ఇద్దరు కుమారులు ఆర్. సుధాభాస్కర్, ఆర్.రఘు, కుమార్తె సరళ ఉన్నారు. ఆయన మృత దేహాన్ని వైద్యపరిశోధనల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు. జనార్ధన రావు భౌతిక కాయాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.. జనార్ధన్ రావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాధిక, కార్యదర్శి సలీమా తదితరులు కూడా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, నవతెలంగాణ సీజీఎం పి.ప్రభాకర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్కరాములు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, టి.సాగర్, జ్యోతి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా, సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ సీనియర్ నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, ఐలూ ఉపాధ్యక్షులు పార్థసారధి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బాబూరావు, ఎస్‌వీ.రమ, భూపాల్, జె.వెంకటేశ్ తదితరులు నివాళులర్పించారు.

## దాట్ల గ్రామ హైస్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య

(సాక్ష్యం న్యూస్) మార్చి 07 దంతాలపల్లి ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన



వహిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మార్చి 07వ తారీకు ఒక ప్రత్యేకత ఉన్నదని మహిళలు తమ హక్కుల కోసం, ఎనిమిది గంటల పనికోసం, సమాన పనికి సమాన వేతనం కోసం పోరాడి తమ హక్కులు సాధించిన సందర్భంగా ఈ పర్వదినాన్ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం లేదా అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా రక్తపు ముద్దకు ప్రాణం పోసి మనకు రూపం ఇచ్చి, ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి మనకు గొప్ప జీవితం ఇచ్చి నందుకు అమ్మకు ఎప్పుడు ఋణ పడి ఉండాలని ఆడవాళ్ళైనా అమ్మమ్మ, నానమ్మ అక్క, చెల్లి, భార్య, కూతురు మొదలగు వారిని మనమెప్పుడు గౌరవించాలని తెలియపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా టీచర్స్ స్వప్న, రోషిణి, మాధవి, గ్రామపంచాయితీ సిబ్బందిని, స్కావెంజర్స్ ని, వంట సిబ్బందిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రమేష్, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, యాక స్వామి కారోబార్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## భార్య,అత్త వేధింపులు..టెకీ ఆత్మహత్య

ముంబై,మార్చి7(సాక్ష్యం): భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వరస ఆత్మహత్య ఘటనలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. మొన్న అతుల్ సుభాష్, నిన్న మానవ్ శర్మ బలవన్మరణానికి పాల్పడగా.. తాజాగా నిషాంత్ త్రిపాఠి అనే టెకీ ఆత్మహత్య సంచలనం సృష్టిస్తోంది. అయితే ఆత్మహత్యకు ముందు వారు విడుదల చేస్తున్న వీడియో, సూసైడ్ నోట్లు పలువురిని కన్నీటిపర్యంతం చేస్తున్నాయి.

ముంబైకి చెందిన నిషాంత్ త్రిపాఠి(41)కి అపూర్వ పారిఖ్‌తో కొన్నేళ్ల క్రితం వివాహం అయ్యింది. వారి మధ్య మనస్పర్థలు రావడంతో నిషాంత్ అత్త ప్రార్థన కుంపటిని మరింత రగిలించింది. గొడవలు పెద్దవయ్యేలా ఇద్దరినీ రెచ్చగొట్టింది. అపూర్వ, ఆమె తల్లి ప్రార్థన కలిసి నిషాంత్‌ను తీవ్రంగా వేధించారు. మానసికంగా హింసించారు. ఆ బాధలు భరించలేని అతను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ మేరకు గత శుక్రవారం ముంబై నగరంలోని సహారా హోటల్‌లో అద్దెకు దిగాడు. తన గది బయట తలుపునకు 'డు నాట్ డిస్టర్బ్' అనే బోర్డు పెట్టాడు. దీంతో అతన్ని ఎవ్వరూ కదలించలేదు. అయితే ఆత్మహత్యకు ముందు తాను పని చేస్తున్న కంపెనీ వెబ్‌సైట్‌కు సూసైడ్ నోట్‌ను పంపాడు నిషాంత్. అనంతరం ఫ్యాన్‌కు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మూడ్రోజులైనా నిషాంత్ గది నుంచి బయటకు రాకపోవడంతో హోటల్ సిబ్బందికి అనుమానం వచ్చింది. వారి వద్ద ఉన్న మరో తాళంచెవితో నిషాంత్ గది తలుపు ఓపెన్ చేశారు. నిషాంత్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. దీంతో హోటల్ సిబ్బంది వెంటనే సమాచారాన్ని పోలీసులకు అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఖాకీలు.. మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. కాగా, అందులోని అంశాలు పోలీసుల కళ్లను సైతం చమర్చేలా చేశాయి. 'నువ్వు(అపూర్వ) దీన్ని చదివే సమయానికి, నేను చనిపోయి ఉంటాను. నా చివరి క్షణాల్లో జరిగిన ప్రతి దానికీ నిన్ను ద్వేషించాల్సి ఉంది. కానీ, అలా చేయలేదు. నిన్ను ద్వేషించాల్సిన సమయంలోనూ ప్రేమించాను. అప్పుడూ ప్రేమించా, ఇప్పుడు ప్రేమిస్తున్నా, నేను చనిపోయినా తర్వాతా ప్రేమిస్తా. నీపై నా ప్రేమ మారదని ప్రమాణం చేస్తున్నా. నువ్వు, మీ అమ్మ ప్రార్థన వల్లే చనిపోతున్నా. మీరు నన్ను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. మానసికంగా వేధించారు. ఆ విషయం మా అమ్మకి కూడా తెలుసు. నేను చనిపోయిన తర్వాత మీరిద్దరూ నా తల్లి వద్దకు వెళ్లకండి. ఆమె ఇప్పటికే చాలా విసిగిపోయింది. ఆమెను ప్రశాంతంగా వదిలివేయండి' అంటూ రాశాడు. నిషాంత్ తల్లి చతుర్వేది సైతం కుమారుడి మరణంపై స్పందిస్తూ ఫేస్ బుక్‌లో ఓ పోస్టు పెట్టారు. 'నా జీవితం మునిగిపోయింది. నా కొడుకు నిషాంత్ నన్ను వదిలేసి వెళ్లిపోయాడు. నేను ఇప్పుడు ఒక సజీవ శవంలా మారిపోయాను. అతను నా అంత్యక్రియలు చేయాలి, కానీ నేనే అతనికి చేయాల్సి వచ్చింది. నా కూతురు ప్రాచి తన అన్నయ్య అంత్యక్రియలు నిర్వహించింది. జీవితంలో ఇంతపెద్ద పిడుగుపాటును భరించగలిగేలా ధైర్యం ఇవ్వండి' అంటూ బాధిత తల్లి పేర్కొంది.

# ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

# మహిళలకు సానుభూతి కాదు..సాధికారత అవసరం

- **కేసు విచారణ సందర్భంగా మహిళా జడ్జి వ్యాఖ్య**
- **గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం**
- **మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ**
- **మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు**
- **మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు**
- **మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**
- **అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత : మంత్రి సీతక్క**

న్యూఢిల్లీ,మార్చి7(సాక్ష్యం): మహిళలకు సానుభూతి కాదని, సమాజంలో సాధికారత అవసరమని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా జడ్జీలలో ఒకరైన జస్టిస్ ఎం.త్రివేది మౌఖికంగా వ్యాఖ్యానించారు. బాధితురాలి పట్ల అందరి సానుభూతి ఉందని లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా నిందితుడి తరపున వాదిస్తున్న న్యాయవాది సమర్థిస్తుండగా.. జడ్జి ఖండించారు. 'మహిళలకు సానుభూతి అవసరంలేదు. చట్టాలను సమర్థవంతంగా, కఠినంగా అమలు చేయడం ద్వారా వారికి సాధికారత కల్పించాలని జస్టిస్ త్రివేది పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది స్పందిస్తూ.. ఇళ్లలో మహిళలకు అధికారం ఇవ్వాలి. అది జరుగుతోందని అన్నారు. ఈ వ్యాఖ్యలను జడ్జి మరోసారి ఖండించారు. కేవలం ఇళ్లలో ఉన్న మహిళల గురించి మాత్రమే కాదని అన్నారు. సమాజంలో ప్రతి చోటా ఉన్న మహిళలందరికీ సాధికారత అవసరమని జడ్జి స్పష్టం చేశారు. జడ్జి వ్యాఖ్యలతో న్యాయమూర్తి ఏకీభవిస్తూ.. 'అవును .. ప్రతి చోటా ' అని జోడించారు.

నిందితుడు ఏడు నెలలుగా జైలులో ఉన్నాడని న్యాయవాది వాదించారు. తమిళనాడుకి చెందిన ఈ కేసు అత్యాచారానికి సంబంధించినది. బాధితురాలి మెడపై చిన్న గాయం మాత్రమే ఉందని, హత్యాయత్నం కేసు కాదు. దీంతో శిక్షను పున:పరిశీలించాల్సి వుందని న్యాయవాది వాదించారు. బాధితురాలి మెడపై ఉన్న గుర్తు సాధారణ గాయం కాదని, నైలాన్ తాడుతో గొంతు కోసి హత్య చేసేందుకు యత్నించారని జడ్జి పేర్కొన్నారు. రెండు కోర్టులు ఈ తీర్పును ధృవీకరించాయి. శిక్ష పరిమితిపై సుప్రీంకోర్టు రాష్ట్రానికి నోటీసులు జారీ చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహరా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. మహా లక్ష్మి పథకం ప్రారంభం తరవాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారు. దీనివల్ల ఉద్యోగుల పై పని ఒత్తిడి పెరిగిన వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం అమలులోకి రానుంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుంది. మహిళా ప్రయాణికులు అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సుల డిమాండ్ పెరిగింది. మహిళా సమైక్య సంఘాలతో బస్సులు కొనిపించి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన బస్సులు పెట్టించి మహిళలు ఆదాయాన్ని అర్జించాలని భావించిన మంత్రి పొన్నం ప్రభాకర్ పంచాయతీ రాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో పాటు అధికారులతో పలుమార్లు చర్చించారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టి బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది.రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది.

# బీఆర్ఎస్ తెలంగాణ అస్తిత్వ పార్టీ

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. సిద్ధిపేట జిల్లా ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో సుదీర్ఘంగా కేసీఆర్ చర్చలు జరిపారు. దాదాపు 8 గంటల పాటు సాగిన సుదీర్ఘ చర్చ చేసి కీలక అంశాలపై నాయకులతో సమాలోచనలు చేశారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించేలా బీఆర్ఎస్ రజతోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 'వరంగల్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్ధులమై మరింతగా పోరాడుదాం. బీఆర్ఎస్ తెలంగాణ సమాజ రాజకీయ అస్తిత్వ పార్టీ' అని పార్టీ అధినేత కేసీఆర్ వివరించారు. 'దశాబ్దాల పాటు పోరాటాలు నడిపి ఎన్నో త్యాగాలతో తెలంగాణను సాధించుకున్నాం. పదేండ్ల పాటు ఎంతో అప్రమత్తతో స్వరాష్ట్రంలో పాలనను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నాం. అంతటి గొప్ప ప్రగతిని సాధించిన తెలంగాణ సమాజం ఇవాళ కష్టాల్లో ఉంది' అని పార్టీ ప్రతినిధులతో మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు.'తెలంగాణ ప్రజల గుండెల్లో నెలవైన తెలంగాణ పార్టీ. తెలంగాణ కు రక్షణ కవచం బీఆర్ఎస్. రజతోత్సవ కార్యక్రమాల్లో తెలంగాణ సమాజమంతా భాగస్వాములే. తెలంగాణ సమాజం గర్వించేలా వేడుకలు ఉండాలి' అని పార్టీ నాయకత్వానికి గులాబీ దళపతి కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తొలి నుంచి కాపాడుకుంటూ వస్తున్న బీఆర్ఎస్ పార్టీనే. తెలంగాణ సమాజానికి రాజకీయ రక్షణను, పాలనా పరిరక్షణను అందించగలదు. ఈ విషయం పద్నాలుగు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో మరోసారి స్పష్టమైంది' అని కేసీఆర్ వివరించారు. తెలంగాణ సమాజంలో రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి అనిశ్చితే నిదర్శనమని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెల్లడించారు.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు.



మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

### అమెరికా నుంచి వేరే దేశానికి ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్

హైదరాబాద్,మార్చి7(సాక్ష్యం): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అందజేసింది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉంటుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ ప్రణీత్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్ రావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కొద్దిరోజుల క్రితమే వీరంతా కూడా బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను విచారిస్తే ఇందులో రాజకీయ నేతల ప్రమేయానికి సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ కూడా అమెరికాకు పారిపోయారు. ఇప్పుడు అమెరికా నుంచి మరోదేశానికి పారిపోయారనే సమాచారం హైదరాబాద్ పోలీసులకు అందింది. రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చాక ఏ దేశంలో ఉన్నా కూడా వీరిద్దరినీ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

## ఉమ్మడి రాష్ట్రంలో చూసిన కష్టాలు మళ్లీ మొదలు

**మండుటెండలు రాకముందే.. నీటికష్టాలు**
**మంచినీటి కష్టాలు తీర్చడంలో కాంగ్రెస్ విఫలం**
**కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా స్పందించరా..?**
**ఇంత మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదు**
**మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు**

సిద్దిపేట,మార్చి7(సాక్ష్యం): ఉమ్మడి రాష్ట్రంలో తాండవించిన మంచినీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ తాగునీటి కష్టాలపై హరీశ్‌రావు స్పందించారు.

ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం చింతకర్ర గ్రామ గిరిజనులు తాగు నీటి కోసం పడుతున్న కష్టం ఇది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి పాలన నాటి నీటి గోస దృశ్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల మళ్ళీ చూస్తున్నామని మండిపడ్డారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వేసవి వేళ మారుమూల ప్రజలకు శాపంగా మారిందని పేర్కొన్నారు. భుజాలు కాయలు కాసేలా బిందెలు మోస్తూ, వాగులు, వ్యవసాయ బావుల నుండి నీళ్ళు తెచ్చుకునే దుస్థితిని కల్పించింది. పథకాలు అమలులో వైఫల్యం.. పరిపాలనలో వైఫల్యం.. చివరకు కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకెళ్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లుండి చూడలేకపోతున్నారని, ఇలాంటి మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తున్నాం, తెలంగాణకు నష్టం లేదు అని ఏపీ నీళ్ల మంత్రి అంటే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మౌనం వహించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. గోదావరి, కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను ఏపీ ఇష్టారాజ్యంగా తరలలించే కుట్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉత్తం కుమార్ రెడ్డి సహా ఒక్క నాయకుడికి పట్టింపు లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. "బనకచర్ల తో తెలంగాణకు ఏమి నష్టం" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా ఒక్కరూ గట్టిగా స్పందించలేదు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మొద్దు నిద్రలో ఉంటారా..? చంద్రబాబును అడ్డుకునే ధైర్యం, కేంద్రాన్ని అడిగే దమ్ము కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు లేదా? చంద్రబాబుతో బీజేపీ, రేవంత్ దోస్తీ చేస్తూ తెలంగాణను మోసం చేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బాబు, రేవంత్, బీజేపీ మధ్య లోపాయికార ఒప్పందం ఏమిటి? బిఆర్ఎస్ పార్టీ గొంతెత్తినా మీకు చలనం కలగదా? కాంగ్రెస్, బిజెపి తీరు తెలంగాణ తాగు, సాగు నీటి రంగానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నది. తెలంగాణ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పడుతున్న ఆరాటం మీకు ఎలాగూ అర్థం కాదు, కనీసం మీడియాలో వస్తున్న కథనాలను చూసైనా కదలండి. ఇప్పటికైనా ఏపీ ప్రభుత్వ జల దోపిడీని అడ్డుకోండి. కేంద్రాన్ని నిలదీయండి. రేవంత్ సహా బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వీడండి! అని హరీశ్‌రావు సూచించారు.


**NOTICE**

**CGPOWER AND INDUSTRIAL SOLUTIONS LIMITED**
**Registered Office: CG House, 6th Floor**
**Dr. Annie Besant Road Worli Mumbai - 400 030**

NOTICE is hereby given that the certificate for the undermentioned securities of the company has/have been lost/ misplaced and the holder of the said securities/applicant has / have applied the Company to issue duplicate certificate.

Any person who has claim in respect of the said should lodge such claim with company at its Registered Office within 15 days from this date, else the company will proceed to issue duplicate certificate (s) without further intimation.

**Name of the share holder**: LATE. MOHAMED ABDUR RAB. **Folio No: 0007640**, Kind of securities and face value: Equities, Face Value Rs.2/, **No of Securities:6370**, **Certificate no: 000901151, 000869946, 000886085 Distinctive number: 367849301-367852030, 1444311-1446910, 364897756-364898795.**

Place: Hyderabad
Date : 08.03.2025

Sd/-
Mohammed Abdul Majid Adil
Address: H.No.8-2-293/82/L/20-A, Road no 12 M.L.A Colony, Banjara Hills, Khairtabad, Hyderabad, Telangana-500034.

## ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియాతో ముందడుగు: సీఎండీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మార్చి 07, (సాక్ష్యం న్యూస్)

బొగ్గు మైనింగ్ లో అధికోత్పత్తి, యంత్రాలు, ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియా కంపెనీలతో ముందడుగు వేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన 13 ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూసింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని, కనుక భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలను, అత్యాధునిక రక్షణ, భద్రత వ్యవస్థలను సింగరేణి సమకూర్చుకునే ఉద్దేశంతో ఉందన్నారు. అలాగే సోలార్ విద్యుత్తు ఉత్పాదనను కంపెనీ భారీగా పెంచే ఆలోచన చేస్తుందని, విద్యుత్తును నిల్వ ఉంచుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంలకు కూడా తమ వద్ద అవకాశం ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ చేపట్టనున్న పలు వ్యాపార విస్తరణ చర్యలను కూడా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలకు అవసరమైన యంత్రాలు, వ్యవస్థల ఏర్పాటుకు ఆస్ట్రేలియన్



కంపెనీలు సహకరించవచ్చని సూచించారు. ఆస్ట్రేలియా కంపెనీల ఉత్పత్తులను పరిశీలించి మేలైన, లాభదాయకమైన వాటికి అవకాశం ఇవ్వటం జరుగుతుందన్నారు. లాంగ్ వాల్ టెక్నాలజీ, ఇతర సాంకేతికతల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓబీ బొగ్గు తవ్వకాన్ని మరింత సమర్థంగా నిర్వహించేందుకు, ఉత్పాదకత పెంచేందుకు అవకాశం ఉన్న యంత్ర పరిజ్ఞానం అవసరమై ఉందన్నారు అలాగే మెరుగైన డంపుల భద్రత, సమాచార వ్యవస్థలకు కూడా తమ వద్ద అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ విదేశాల్లో ఖనిజాల ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, కీలక ఖనిజాలను ఉత్పత్తి చేయడానికి లాభసాటి భాగస్వామ్యాన్ని సింగరేణి కోరుకుంటుందని తెలియజేశారు. ఆస్ట్రేలియా దేశం నుంచి విచ్చేసిన 13 కంపెనీల ప్రతినిధులు తమ తమ ఉత్పత్తులను సాంకేతికతలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్, జీఎం కో-ఆర్డినేషన్ ఎస్డిఎం సుభాని, మనోహర్, ఒరిసెంట్, విల్సన్ మైనింగ్ సర్వీసెస్, మైన్వైట్, డీటీఎన్ ఏసియా పసిఫిక్, ఆర్ ఎం ఈ గ్లోబల్, మినరల్ టెక్నాలజీస్, తదితర కంపెనీల ప్రతినిధులు, పాల్గొన్నారు .

## నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి: సిపిఎం నాయకులు

చిట్యాల మార్చ్ 07(సాక్ష్యం):

చిట్యాల మండలం చిన్న కాపర్తి,వెలిమినేడు గ్రామల లో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ





సభ్యులు జిట్ట నగేష్,అరూరీ శ్రీను డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామంలో శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై జరిపిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిరుపేద కుటుంబాల వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం గతంలో సర్వే నెంబర్ 711,717 లో యందు పదహారు ఎకరాల భూమిని కొనుగోలు చేసినా అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి స్థలంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నూతన భవనం, పల్లె ప్రకృతి వనం కోసం కొంత స్థలం ఇవ్వటమే కాకుండా క్రీడా స్థలం ఇచ్చారని తెలిపారు.అదే విధంగా 14 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని తెలిపారు.ఇళ్ళ స్థలాల పట్టాల స్థలాల కోసం సిపిఎం ఆందోళన, పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రూపని ఇద్దయ్య, శిరస్సు హన్మయ్య,నందిపాటి సైదులు,రుద్రారపు బిక్షం,నేలికంటి నరసింహ,పంది నరేష్,నాతి వెంకటరామయ్య,అరూరి దుర్గయ్య,మామిడి గణేష్, బొడ్డు నర్సింహా,వీరమళ్ళ శంకరయ్య,రుద్రారపు పార్వతమ్మ, హెచ్చు మారెమ్మ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చిట్యాల మార్చి 07 (సాక్ష్యం)

చిట్యాల మండలంలో గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో ముందస్తు మహిళా దినత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్ర్యమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మాతృమూర్తులకు,మహిళా ఉపాధ్యాయులను,పాఠశాల పరిసర ప్రాంతాలలో కూడా పరిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు, విద్యార్థులు అంతర్జాతీయ మహిళా దినోత్సవ విశిష్టతను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే మరింత సంక్షేమం సాధ్యం: సిఎండి

### సింగరేణి అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర :కూనంనేని..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,మార్చి 07,( సాక్ష్యం న్యూస్),

బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే మరింత సంక్షేమం సాధ్యమవుతుందని ,పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని,అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతోపాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవ డానికి అవకాశం ఉంటుందని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు. భూగర్భనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు రూ.12 నుంచి రూ. 16 వేలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. గైర్హాజరీలు చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని. కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. అనంతరం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని



సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన కోరారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీవాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లో సింగరేణి తరఫున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ, ఎల్.వి. సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు,ఎస్ డి.ఎం.సుభానీ, జీఎంపర్సనల్ ఐఆర్, పీఎం కవితా నాయుడు, జీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అదించడమే లక్ష్యం

### ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 07,(సాక్ష్యం న్యూస్),

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో



నివసించే ఆదివాసి ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలను అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ అన్నారు .శుక్రవారం చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలోఆయన భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మూడు రోజులు పాటు జరిగిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన ఏజెన్సీ గ్రామాల నుండి వాలీబాల్ జట్లు పాల్గొన్నాయన్నారు.ఈ పోటీలలో మొత్తం 56 టీమ్ లు పాల్గొన్నాయని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయ న్నారు.ఏజెన్సీ ప్రాంతాల నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రధానంగా విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను ఏజెన్సీ



ప్రాంతాల్లోని ప్రజలకు అందేలా కృషి చేస్తూ వారికి మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగానే ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని విజేతలుగా నిలిచిన జట్లకు అభినందనలు తెలియజేసారు.ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి, మక్కువ ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు పోలీసులు శాఖ తరపున ఏర్పాటు చేస్తున్న ఇలాంటి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువకులు అధిక సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొనడం చాలా ఆనందకరంగా ఉందన్నారు.నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు ఆదివాసీ ప్రజలలో ఆదరణ,నమ్మకం కోల్పోయారని అన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అండగా ఉంటుందని,నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎలాంటి సహాయ సహకారాలు అందించొద్దని సూచించారు. అనంతరం ఈ పోటీలలో మొదటి బహుమతిని గెలుచుకున్న చీమలపాడు,రెండవ బహుమతిని గెలుచుకున్న సుందరయ్య కాలనీ, మూడవ బహుమతిని గెలుచుకున్న పెదుట్లపల్లి, నాల్గవ బహుమతిని గెలుచుకున్న మామిడిగూడెం జట్లకు బహుమతులను అందజేశారు.ఈ వాలీబాల్ పోటీలను ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల పోలీసులను, సహకరించిన పీడి,పిఈటి లకు ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజువర్మ ఎస్సైలు , నర్సిరెడ్డి,కేశవ , తదితరులు ,పాల్గొన్నారు.

## పిల్లాయిపల్లి నీటితో తాళ్ల వెల్లంల చెరువు నింపాలి:సిపిఎం నాయకులు

చిట్యాల మార్చి 07(సాక్ష్యం)

ఫిలాయిపల్లి కాలువ నీరుతో తాళ్లవెల్లంల చెరువు నింపాలని చిట్యాల మండల సిపిఎం కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు.చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో ప్రజా సమస్యల పై నిర్వహించిన సర్వే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సాగునీటి కాలువలపై సమగ్రమైన ప్రణాళిక లేకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించడం లేదని దీనిపై ప్రభుత్వం వెంటనే చెరువులు అన్నింటిని అనుసంధానం చేసే విధంగా ఒక ప్రణాళిక రూపొందించి పంట కాలువల



ద్వారా అన్ని గ్రామాలకు సాగునీరు అందించడానికి కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించాలని తాళ్ల వెల్లంల గ్రామానికి పిలాయి పెల్లి కాలువ ద్వారా వెలిమినేడు వేరే పెల్లి కిష్టాపురం గ్రామాల మీదుగా తాళ్ల వెల్లంల చెరువు నింపడానికి అవసరమైన కాలువల నిర్మాణం చేపట్టి సాగునీరు అందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తాళ్ల వెల్లంల గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం పగిలిపోయిన డ్రైనేజ్ పైప్ లైన్ ను రిపేరు చేయించి సమస్యను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పామనగల అచ్చాలు,పార్టీ మండల కమిటీ సభ్యుడు నకిరేకంటి రాములు,పాముసుగుల్ల దశరథ, వెంకులు,మారయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అతివ సేవలో ‘అవ్ని’

## - మాతృత్వం అందించడమే ఆమె లక్ష్యం

- లక్షకు పైగా మహిళలకు వైద్య సేవలు
- ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని
- సంతాన లేమి లేని సమాజ స్థాపనయే వారి లక్ష్యం
- మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని






ఉమ్మడి కరీంనగర్ / మెట్ పల్లి, మార్చి7, సాక్ష్యం:- ఈ ఆధునిక యుగంలో పిల్లలు కనడం అనేది కత్తి మీద సాము లాంటిది. కాలానికి అనుగుణంగా మారిన పరిస్థితుల వల్లనో, ఆహారపు అలవాట్ల




వల్లనో లేదా ఇతర ఏదైనా కారణం చేతనో ఈ రోజుల్లో సంతానం పొందడం అనేది మన అదృష్టం పైనే ఆధారపడి ఉంది. అయితే వీటన్నింటిని పటాపంచలు చేస్తూ ఎన్నో రోజులుగా సంతానం లేని దంపతులకు తమ ప్రత్యేక వైద్యం ద్వారా సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘులు. సుమారుగత ఆర్థిక సంవత్సరాలుగా వైద్యరంగంలో అందులోనూ మహిళలకు ప్రత్యేక వైద్య చికిత్సను అందిస్తూ అరుదైన గుర్తింపును అందం చేసుకున్నారు.

### 2000 సంవత్సరంలో వైద్య వృత్తి పూర్తి చేసి...

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు చిట్నేని హేమ రఘులది ప్రేమ వివాహం. చిట్నేని హేమ రెడ్డి 2000 సంవత్సరంలో గైనకాలాజీ విభాగంలో ఎండీ స్థాయి వైద్య విద్యను పూర్తి చేశారు. 2001లో జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో వైద్యులు చిట్నేని హేమ రెడ్డి రఘు తొలిసారిగా వైద్యరంగంలో అడుగుపెట్టారు. ఆ సమయంలో మెట్ పల్లి పట్టణ కేంద్రంలో నిత్య సాయి ఆసుపత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలను ప్రారంభించారు. అక్కడి నుండి నేటి వరకు స్త్రీల వైద్య విభాగంలో విశేష సేవలను అందించి ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. మెట్ పల్లి పట్టణంలో నిత్యసాయి ఆసుపత్రి ఏర్పాటు తర్వాత అక్కడి నుండి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి హైదరాబాద్ కు షిఫ్ట్ అయ్యారు. 2019లో హైదరాబాదులోని కొంపల్లిలో ‘అవ్ని’ ఉమెన్స్ హాస్పిటల్ ను లాంఛనంగా ప్రారంభించారు. అక్కడి నుండి ఇప్పటి వరకు సంతానలేమీ కారణంగా బాధపడుతున్న ఎంతోమంది దంపతులకు సంతాన సాఫల్యాన్ని అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. కొంపల్లిలోనే కాకుండా 2022లో కూకట్ పల్లిలో, సుచిత్ర సర్కిల్, ఎల్బీనగర్ ప్రాంతాల్లో మరో మూడు బ్రాంచ్ లను ఏర్పాటు చేసి వైద్య సేవలను మరింత విస్తృతం చేశారు. తమ వద్దకు సంతానం కోసం వచ్చే ప్రతి జంటపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ 99 శాతం సక్సెస్ రేటుతో వైద్య సేవలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన మహిళా ఆసుపత్రుల్లో ఒకటిగా పేరు సాధించింది.

### సామాజిక సేవల్లోనూ ముందంజ...

జగిత్యాల జిల్లా మెట్ పల్లికి చెందిన డాక్టర్



హేమ రెడ్డి రఘు చిట్నేని వైద్య రంగంలోనే కాకుండా సామాజిక సేవల సైతం తమదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. 2004 నుంచి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించి నిరుపేద ప్రజలకు అన్ని రకాల సేవలను అందించారు. కష్టంలో ఉన్న ఎవరినైనా సరే వారిని గుర్తించి ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నారు. అంతేకాకుండా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలను సైతం ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించడంతో పాటు మందులను సైతం ఉచితంగా అందించి తమ దయా గుణాన్ని చాటుకుంటున్నారు. వేలమందికి ఉచిత వైద్య సేవలనందించి వారి దృష్టిలో దైవంగా పేరు సంపాదించారు. సుమారు 1000 మందికి పైగా నిరుపేదలకు ఉచితంగా ఆపరేషన్లు సైతం చేసి మందులను పంపిణీ చేయడం విశేషం.

### ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు అందుకున్న డాక్టర్ హేమ రఘు చిట్నేని...

వైద్య రంగంలో డాక్టర్ హేమ రఘు చిట్నేని అందిస్తున్న సేవలను గుర్తించిన నిర్వాహకులు ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డు 2024ను సైతం అందించారు. గత సంవత్సరం దేశ రధాని ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిష్టాత్మక గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్ అవార్డును ప్రముఖ సినీనటి శిల్పా శెట్టి చేతుల మీదుగా డాక్టర్ హేమ రఘు చిట్నేని ఈ అవార్డును అందుకోవడం విశేషం. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందుకోనున్నారు.

### మాతృత్వం పొందడం గొప్ప వరం : డాక్టర్ హేమ రెడ్డి రఘు చిట్నేని..

పెళ్లయిన ప్రతి జంట కల సంతానాన్ని పొందడం. అందులోనూ మహిళకు మాతృత్వం పొందడం అనేది చాలా గొప్ప వరం. ప్రస్తుతం ఈ ఆధునిక యుగంలో ఆహారపు అలవాట్ల కారణంగా లేదా కుటుంబపరమైన జన్యు సంబంధిత కారణంగా కొంతమంది జంటలకు పిల్లలు కనడం గగనంగా మారింది. వారు ఎన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ సంతానం పొందలేకపోతున్నారు. అయితే అలాంటివారికి మా ఆస్పత్రిలో ప్రత్యేకమైన విధానం ద్వారా చికిత్సను అందిస్తూ వారికి సంతాన సాఫల్యాన్ని కలిగిస్తున్నాము. ఇప్పటికీ ఎన్నో వేల మందికి మా ఆస్పత్రిలో సంతాన సాఫల్యాన్ని అందించడం జరిగింది. భవిష్యత్తులోనూ ఈ వైద్య సేవలను ఇదేవిధంగా కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తాము.

## మహిళా శక్తి ప్రపంచానికే స్ఫూర్తి

**ప్రతి స్త్రీమూర్తికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు... మందడి**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 07,(సాక్ష్యం న్యూస్),

మహిళా శక్తి ప్రపంచానికే స్ఫూర్తి అని జాతీయ వినియోగదారుల మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు అన్నారు. శుక్రవారం విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన మనస్ఫూర్తిగా ప్రతి ఒక్క స్త్రీ మూర్తికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు ప్రపంచానికే స్ఫూర్తిగా నిలుస్తున్నారని,అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తునే కుటుంబ బాధ్యతలు సక్రమంగా నెరవేరస్తు,నే ఉద్యోగులుగా, ప్రజాప్రతినిధులుగా తమ సత్తాచాటుతున్నార న్నారు.కోల్‌బెల్ట్ ప్రాంతమైన మణుగూరు ఏరియాలో మహిళలు బొగ్గుబావుల్లోను, ఉపరి తలంపైనా పని చేస్తున్నారని, మహిళల అభ్యున్నతి ద్వారానే కుటుంబం, సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు . ప్రభు త్వాలు సైతం మహిళల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్నాయని,రాజ కీయాల్లో కూడా మహిళలు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, చట్టసభల్లో రిజర్వేషన్లను అమలు చేయడంతో పార్లమెంట్ నుంచి పంచాయతీ, మున్సిపల్ వరకు రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. ఆడ పిల్లలు గా పుట్టినందుకు గర్వపడాలని,ప్రకృతితో, దేవతలతో స్త్రీని పోలుస్తారని,కాని సమానత్వం ఆలోచన ప్రతీ ఒక్కరికి కలగాలన్నారు. స్త్రీని గౌరవించినపుడే మనుగడ, అభివృద్ధి సాధ్యపడుతుంద న్నారు.మహిళల బాగోగులు, త్యాగాలు గుర్తించి అభినందించడమే కాకుండా ఎల్లవేళలా ప్రేమాభిమానాలు, ప్రోత్సాహాన్ని అందించడంలో ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు .

## నేడు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి: భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మార్చి 07,(సాక్ష్యం న్యూస్)

నేడు జిల్లా కోర్ట్ లో జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ



సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని కాంప్రమైజ్ రాజీ చేసుకోవచ్చన్నారు. యాక్సిడెంట్ కేసులు,సివిల్ కేసులు, చీటింగ్ కేసులు,చిట్ పన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు,ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ,కుటుంబ తగాదాలు ,బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు ,కొట్టుకున్న కేసులు , సైబర్ క్రైమ్ కేసులు చిట్ ఫండ్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మహిళల అభ్యున్నతితోనే సమాజాభివృద్ధి సాధ్యం...

**ఘనంగాఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి07,( సాక్ష్యం న్యూస్) ,

మహిళల అభ్యున్నతి తోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వ రూప రాణి అన్నారు. శు





క్రవారం పివి కాలనీ సింగరేణి పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆమె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క స్త్రీ మూర్తికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . స్త్రీలు పురుషులతో పాటు సమానత్వాన్ని పొందిన ఈ రోజును పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయినిలకు కూడా ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.సృష్టికి మూలం అమ్మ, మనకు జన్మనిచ్చిన తల్లికి మనమందరం రుణపడి ఉండాలని తెలియజేశారు .ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తన్న మహిళా ఉపాధ్యాయినిలను ,ఉపాధ్యాయేతర సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయిని కళ్యాణి, వేణు సార్, కృష్ణ బాబు , పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది , తదితరులు ,పాల్గొన్నారు.

# శభాష్ రాహుల్..!

- ఆదర్శం కెరీర్ గైడెన్స్
- పిఓను అభినందించిన సెక్రటరీ
- అన్నీ ఐటీడీఏల పరిధిలో అమలు చేయాలి
- ఆదేశాలు జారీచేసిన సెక్రటరీ

భద్రాచలం, 07 మార్చ్ 25(సాక్ష్యం):

వినూత్న ఆలోచనలకు పెట్టింది పేరు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్. ఇటీవల కాలంలో భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఆయన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును రూపకల్పన చేసి అమలు చేస్తున్నారు. గిరిజన విద్యాసంస్థల్లో కెరీర్ గైడెన్స్ సంబంధించి పోస్టర్ల ఏర్పాటు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రోగ్రాం సక్సెస్ ని ఇచ్చింది. విజయవంతంగా అమలవుతోంది. ఈ క్రమంలో ఈ కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విషయం ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేక సెక్రటరీ శరత్ దృష్టికి వెళ్ళింది. ఎంతో ప్రయోజనకరమైన ఈ ప్రోగ్రామును ఆయన ఎంతగానో మెచ్చుకున్నారు. ఐటీడీఏ పీవో రాహుల్ పై ప్రశంసల జల్లు కురిపించారు. ఇది అద్భుతమైన ఆలోచనని కితాబుని ఇచ్చారు. అంతేకాదు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల పరిధిలో... భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ రూపొందించిన కెరీర్ గైడెన్స్




ప్రోగ్రామును స్ఫూర్తిగా తీసుకొని అమలు చేయాలని ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. భద్రాచలం ఐటిడిఏ అమలు చేస్తున్న కెరీర్ గైడెన్స్ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమలు చేయాలని సెక్రటరీ సర్క్యులర్ జారీ చేయడం పిఓ రాహుల్ చర్యలపై ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. గిరిజన విద్యా సంస్థల్లో విద్యా ప్రగతికి ఇప్పటికే అనేక విద్యా సంస్కరణలు తీసుకొస్తున్న పీవో రాహుల్ చేపట్టిన మరో సంస్కరణ సత్ఫలితాలు ఇవ్వడంతో అందరూ పిఓ ను అభినందిస్తున్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాచలం, 07 మార్చ్ 25(సాక్ష్యం):

పాల్వంచ మండలం పాత పాల్వంచ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న






మధ్యాహ్న భోజన పథకం అమలను ఆకస్మికంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో భోజనం చేస్తూ కలెక్టర్ వారితో మమేకమై వారి బాగోగులను మరియు భోజనం పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడగాలని ఆయన సూచించారు. ఆహారాన్ని వదిలివేయరాదని, చక్కని ఆరోగ్యానికి ఆహారం సహకరిస్తుందని ఆయన చెప్పారు. పౌష్టిక ఆహారం పట్ల అవగాహన పెంచుకోవాలని, పౌష్టికాహారాన్ని ముఖ్యంగా బాలికలు విధిగా తీసుకోవాలని కలెక్టర్ బోధించారు. ఆహార పదార్థాలను వృధా చేయరాదని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను బాగా గ్రహించాలని అందుకు ఏకాగ్రత అవసరమని కలెక్టర్ అన్నారు. పాఠ్యాంశాలలో సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ వంట వండే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత్రలను ప్రతిరోజూ శుభ్రం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు.చిన్నారులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. పాఠశాలకు మంజూరైన స్పోర్ట్స్ మెటీరియల్ కిట్లను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం అమలను సరళతరం చేసేందుకు, అనుకూలంగా భోజనం చేసేందుకు వీలుగా కిచెన్ సెట్, ఐరన్ పొయ్యి ఏర్పాటు, బల్లలు, బెంచీలు మరియు విద్యార్థులకు ప్రత్యేకంగా లంచ్ బాక్స్ తో కూడిన బ్యాగ్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి, నివేదికలు అందించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా కోఆర్డినేటర్ సైదులు, సతీష్ కుమార్, ఎంఈఓ రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలి

### కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 07,( సాక్ష్యం న్యూస్),

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అర్హులకు మాత్రమే మంజూరు చేయాలని జిల్లా



కలెక్టర్ జితేష్ వి పాటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, ధరణి దరఖాస్తులపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలనకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేసే దరఖాస్తులు పరిశీలన చేపట్టాలన్నారు. ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ లిస్టులను తయారు చేయాలని ఆదేశించారు. నివేదికలు ఆమోదం పొందిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎల్ వన్ లో అర్హత లేని వారిని పరిశీలించి తొలగించాలని, తొలగించడానికి గల కారణాలను నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కు అర్హత కలిగి ఉండి ఎల్ వన్ జాబితాలో పేరు రాని అర్హుల పేర్లను కూడా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎల్ టు, ఎల్ త్రీ లో పేర్లు పొందుపరచడానికి గల కారణాలను కూడా నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో తండ్రికి పేరు వచ్చి పెళ్లి అయిన కొడుకు దరఖాస్తు చేసిన అర్హత ఉండి జాబితాలో రానటువంటి దరఖాస్తులను కూడా పరిగణలోనికి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తండ్రి పక్క గృహంలో నివసిస్తూ వివాహం అయిన కొడుకు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారు అర్హత కలిగి ఉంటే అటువంటి వాటిని కూడా పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. ఎల్ వన్ అంటే శాశ్వత ఎలిజిబిలిటీ లిస్ట్ అని అయినా స్పష్టం చేశారు. ఎంపీడీవోలు పూర్తి బాధ్యతగా వ్యవహరించి అర్హత లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో జాబితాలో రాకుండా చూడాలని ఆదేశించారు. జల్ సంచేయ్ జన్ భగీదారి అమలులో భాగంగా జిల్లాలో 2024 ఏప్రిల్




నుండి చేపట్టిన ఇంకుడు గుంతలు నిర్మాణాలు, ఫామ్ పాండ్స్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో క్యాచ్ ది రైన్ ను మరింత వేగవంతం చేయడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు మరియు గ్రామాల్లో ఫామ్ పాండ్స్ లను తవ్వటానికి గల ఆవశ్యకతను ప్రజలకు తెలిసేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణకు మార్చి 31 వరకు భూముల క్రమబద్ధీకరణకు కల్పిస్తున్న 25 శాతం రాయితీని అందరూ సద్వినియోగపరుచుకునే ఇలా అవగాహన చేపట్టాలని, పెండింగ్ ఎల్లారెస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## నను కన్నతల్లివేనమ్మా

పెళ్లయిన పుష్కరానికి పుట్టినదని అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసిన స్వాతిని ఇంజనీరింగ్ అయినవెంటనే మంచి సంబంధం వచ్చిందని తన దగ్గర చదివిన కరుణాకర్ కి ఇచ్చి పెండ్లిచేసారు శివరావు మాష్టారు, విశాలాక్షి దంపతులు.
కరుణాకర్ అమెరికా లో సాఫ్ట్ వేర్ కంపెనీ లో ఉద్యోగం. వైస్ ప్రెసిడెంట్. పెళ్ళయి ఇద్దరు పిల్లలు పుట్టినపుడు భార్యా భర్తలు అమెరికా వెళ్ళి కూతురు కాపురం చూసి చాలా సంతోషం పడ్డారు. కాలచక్రం ఎవరికోసం ఆగదు కదా కరోనా వెళ్లిన తరువాత భార్య విశాలాక్షి హఠాత్తుగా గుండెపోటుతో రాముని దరి చేరారు. కూతురు, అల్లుడు వచ్చి కర్మ కాండలు పూర్తయ్యాక ఒంటరిగా వాలుకుర్చీలో కూర్చున్న తండ్రిని చూసి నాన్న కాఫీ తీసుకోండి బి.పి మాత్ర మరచిపోయేరు వేసుకోండి అని మీరు ఏమనుకోకండి మిమ్మల్ని మాతో అమెరికా తీసుకెళుతున్నాము. సమాజం గురించి ఆలోచించకండి. మీరు ఎప్పుడు కూతురైన,కొడుకువైన నీవే నమ్మా అని. అచ్చు మా అమ్మ లాగే ఉంటావని అనేవారు. ఎందరికో చదువుతో బాటు సంస్కారాన్ని నేర్పిన మీకు తెలియనిది కాదు. నాకు ముగ్గురు పిల్లలు అనుకుంటాను అని తండ్రి భుజంపై ఆప్యాయతగా చేయివేసిన కూతురు అవును మామగారు మీరు నాకు తండ్రికన్నా ఎక్కువ అన్న అల్లుడుని ఆశీర్వదించి శివరావు మాష్టారు అవునమ్మ స్వాతి నను కన్నతల్లివే నువ్వు మీతోనే వస్తాను అని ఆనందంగా చెప్పారు...!!

**ఇది నా స్వీయరచన**
**ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్**
**హైదరాబాద్‌జి**
**9963265762**

## సబ్సిడీపై విస్తృత ఏర్పాట్లు చేయాలి..

### వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 07,(సాక్ష్యం న్యూస్),

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఎల్ ఆర్ ఎస్ , అక్రమ లేఔట్స్ క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం ద్వారా






ప్రజలకు లబ్ధి ఇచ్చే విషయంపై అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో పూర్తి ప్రచారం నిర్వహించి 25 శాతం సబ్సిడీపై విస్తృత ఏర్పాట్లు చేయాలని శుక్రవారం హైదరాబాద్ నుండి ఎల్ఆర్ఎస్, లేఔట్స్ క్రమబద్ధీకరణపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి బుద్ధప్రకాష్ జ్యోతి, అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఎల్ ఆర్ ఎస్, అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం ద్వారా ప్రజలకు లబ్ధి ఇచ్చే విషయంపై అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో పూర్తి ప్రచారం నిర్వహించి, 25 శాతం సబ్సిడి పై విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు,జిల్లాలో మున్సిపల్ పరిధిలో గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక హెల్ప్ డేస్కులు ఏర్పాటు చేయాలన్నారు, లబ్దారులు డాక్యుమెంట్ రైటర్లు, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు, ఫీజు కట్టిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల ప్రొసీడింగ్ కాపీలు చేయాలన్నారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత , సంబంధిత అధికారులు , తదితరులు, పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీ నీ సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల మార్చి 07(సాక్ష్యం):

చిట్యాల పట్టణంలో 2020 సం వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్ ఆర్ ఎస్ కొరకు రిజిస్టర్ చేసుకున్న ప్లాట్ యజమానులు అనుమతి లేని లే అవుట్ లలో ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు ప్రభుత్వం ఈనెల 31 వరకు 10 శాతం ప్లాట్ రిజిస్ట్రేషన్ అయి మిగతా కానీ వాటిని కూడా సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ రుసుము కూడా చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు ఈనెల 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి 25 శాతం రాయితీ ప్రకటించింది పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ వీరేందర్ ప్రకటనలో తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలి..

### సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడి... సత్ర పల్లి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 07,(సాక్ష్యం న్యూస్),

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటి జిల్లా నాయకుల సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు .శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో మణుగూరు ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజా పాలనలో పంచాయతీ కార్మికులకు కనీస




సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఆయన ఆరోపించారు.2025 సంవత్సరం జనవరి ఒకటో తేదీ నాటికి పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ మూడు నెలలు కావస్తున్న వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బకాయిలను,వేతనాలను తక్షణమే చెల్లించాలన్నారు.పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లింపు పై రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి 19న రూ.149 కోట్లు విడుదల చేసింది కానీ పంచాయతీల ఎకౌంటు నుండి పంపిన చెక్కులు ఎస్ టి ఓ కార్యాలయంలో నిలిచిపోవడంతో కార్మికులకు వేతనాలు అందని పరిస్థితిలో ఉందన్నా రు. పంచాయతీల ఎకౌంటు నుండి వేతనాలు చెల్లించేందుకు వీలు లేకుండా పంచాయతీ బ్యాంక్ ఖాతాలను ఫ్రీజింగ్




చేయడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారనిఆందోళన వ్యక్తం చేశారు.ఎస్ టి ఓ కార్యాలయంలో నిలిచిపోయిన బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు.ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పని కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడిశాల రాములు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న ,జిల్లా నాయకులు రంగా. సదానందం,వెంకటేశ్వర్లు,పొడుతూరి రాములు, తదితరులు ,పాల్గొన్నారు.

# విపక్ష హోదా వైకాపా హక్కు

**అది కావాలంటే జనసేన కూటమి నుంచి వైదొగాలి**

**బాబు సంపద సృష్టి గాలి మాటలు**

**మీడియా పాయింట్ వద్ద బొత్స ఘాటు విమర్శలు**

అమరావతి,మార్చి7(సాక్ష్యం): ఏపీ శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి అని ప్రశ్నించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు. ప్రతిపక్ష హోదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు. మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి.. అని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగంపై నేను మాట్లాడాను. మేము ప్రజల తరఫున మాట్లాడుతున్నాం. ప్రజల కోసం ప్రశ్నించాల్సిన బాధ్యత మాపై ఉంది కాబట్టే నిలదీస్తున్నాం. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500 ఇస్తామన్నారు. బ్జడెల్‌లో ఆ ప్రస్తావనే లేదు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి కూడా బ్జడెట్‌లో ప్రస్తావన లేదు. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి?. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం అని అన్నారు. రూ.322 కోట్ల బ్జడెట్ లోటు, విధ్వంసం అనే పదంపైన నేను అసెంబ్లీలో మాట్లాడాను. విద్యుత్ చార్జీలు పెంచమని, ట్రూ ఆఫ్ చార్జీలు వేయమని చెప్పారని తప్పులు మాట్లాడితే మాట్లాడానని చెప్పం. రూ.2400 కోట్లు ఉపాధి హామీ పథకం నిధుల బకాయిలు గురించి చెప్పం. వాస్తవాలు తట్టుకోలేక పోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న పథకాల కంటే ఎక్కువ ఇవ్వలేమని మా నాయకుడు వైఎస్ జగన్ ముందే చెప్పారు. ప్రస్తుతానికి సూపర్ సిక్స్‌లో ఒక్కటి అమలు చేస్తున్నారు. తల్లికి వందనంకి 9400 పెట్టి.. డిమాండ్‌లో 8200 కోట్లు చూపించారు.. మరి మిగిలింది ఎక్కడ



నుండి తెస్తారు. రైతు భరోసాకి 20వేల రూపాయలు కేంద్రం ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇస్తామని చెప్పారు.. అలా చూసినా 6300 కోట్లు కేటాయించారు.. కావాల్సింది 7500 కోట్లు. 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు.. అడిగితే ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. నిరుద్యోగ భృతి ఊసే బ్జడెట్ లేదు.. ఆడబిడ్డ నిధి లేదు. 50 ఏళ్లకు పెన్షన్ లేదు. బుల్డోజర్ ప్రభుత్వం.. మాట్లాడితే లాక్కొని వెళ్ళిపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు పెడితే ప్రభుత్వానికి 30 శాతం మాత్రమే భారం.. అది కూడా పెట్టలేకపోయారని బొత్స అన్నారు. చిత్తశుద్ధి, కమిట్మెంట్, చేద్దామనే ఉద్దేశ్యం కూడా లేదు. 93వేల కోట్లు 10 నెలల కాలంలో అప్పులు చేశారు.. మార్క్‌ఫెడ్ నుండి 13వేల కోట్లు అప్పులు చేశారు. సత్యదూరమైన మాటలు, కించపరిచే మాటలు, ఏం మాట్లాడకపోయిన మధ్యలో ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. 25వేల కోట్లు బకాయిలు, ఐఆర్, పీఆర్సీ ఇస్తామని చెప్పారు.. ఒక్కటీ అమలు చేయలేదు. జీతాలు కూడా ఒకటో తేదీన పడడం లేదు. సంపద సృష్టి చేస్తామని ఎక్కడ చేస్తున్నారని అన్నారు. చెత్తపన్ను రద్దు చేశారు.. కానీ చెత్త ఎత్తడం లేదు. 80 వేల టన్నులు చెత్త పేరుకుపోయింది. రైతుల సమస్యలపై మాట్లాడితే భరించే పరిస్థితి లేదు. కూటమి సభ్యుల మాదిరిగా అనుకూలంగా మాట్లాడాలి.. భజన చేయాలి అనుకొంటున్నారు. సభలో జరిగిన తీరును ఖండిస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి మేము ఉండాలి. కోటి 15లక్షల లబ్ధిదారులు ఉంటే 85 లక్షల మందికి కేటాయించారు. వాళ్ళు చెప్పిన అప్పులు అన్ని కూడా కూటమి ప్రభుత్వం లో చేసిందే. మా ప్రభుత్వ హయంలో 59వేల కోట్లు అత్యధికంగా చేసింది. పది నెలల కాలంలో లక్ష కోట్లు అప్పులు చేశారు. మేము విధ్వంసం చేస్తే అప్పు ఎలా పుట్టింది?. ప్రజల తరఫున మేము ప్రశ్నిస్తూనే ఉంటాం.. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం అని తెలిపారు.

# స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట

## సైకిల్ యాత్రతో ప్రజలతో మమేకం

కాకినాడ,మార్చి7(సాక్ష్యం): స్థానిక సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. సీపీఎం నేతలు హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, ఎం.రాజశేఖర్, క్రాంతి, వి.రాజబాబు, రాజా, తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దుయ్యబట్టారు. తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచారని, అదానీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని విమర్శించారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యతో పాటు, త్రాగునీటి



ఇబ్బందులను సిపిఎం బృందానికి స్థానికులు తెలియజేశారు. అనంతరం ఉపాధ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనికి తగిన వేతనాలు రావడం లేదని, పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కల్పించడం లేదని ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు సిపిఎం బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సైకిల్ యాత్ర బృందం మత్స్యకారులను కలుసుకోగా తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారులకి తక్షణమే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడకు సముద్రం అతి సమీపంలో ఉన్న 10 వేల మత్స్యకార కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి జీవిస్తున్నాయని, పరిహారం అందించాలని అన్నారు. మండుటెండలో సైతం సైకిల్ యాత్ర ఉత్సాహంగా సాగుతోంది. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రలను ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కాకినాడ సుందరయ్య భవన్ నుండి సైకిల్ యాత్ర ప్రారంభమైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

ఈ సైకిల్ యాత్ర కాకినాడ నుండి బయలుదేరి ఈరోజు, రేపు తాళ్లరేవు మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలిసి స్థానిక సమస్య లను అడిగి తెలుసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మండలాల్లో, పట్టణ ప్రాంతాల్లో పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలలు గడిచినా ఉపాధి కల్పనపై చిత్తశుద్ధి లేదని, ధరలు అదుపులో ఉండడం లేదన్నారు. మరొకవైపు కరెంట్ చార్జీల భారాలు విపరీతంగా వేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ గురించి గొప్పగా చెప్పడం తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా, సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో కూడా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవి తీవ్రత పెరగకుండానే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ తమ యాత్రలు 17 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రజలంతా తమ సమస్యలను సిపిఎం దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుండి 28 వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్, మే నెలల్లో సమరశీల పోరాటానికి సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి, కె.ఎస్. శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్. రాజకుమార్, నీలపాల సూరిబాబు, సిహెచ్. రమణి లతో పాటు డి. క్రాంతి కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, కె. సింహాచలం, కె. వీరబాబు, కె. సత్తిరాజు, మలకా రమణ, మేడిశెట్టి వెంకట రమణ, టి. రాజా, జయరాం, భూలక్ష్మీ, రెడ్డి, రామకృష్ణ , సుబ్రహ్మణ్యం, కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.


# దమ్మంటే సభకు వచ్చి నిజాలు మాట్లాడాలి

**బయట మీడియాతో ఇష్టానుసారంగా మాట్లాడితే కుదరదు**

**పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు వ్యాఖ్యలు దారుణం**

**వైకాపా తీరుపై మండిపడ్డ జనసేన ఎమ్మెల్యేలు**

అమరావతి,మార్చి7(సాక్ష్యం): జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై జనసేన నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... సత్తెనపల్లి ఇంచార్జి కూడా కానీ అంబటి రాంబాబు పవన్‌పై మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వైసీపీ పాకిస్థాన్ లాంటిదని.. కూటమి ఇండియా లాంటిదంటూ వ్యాఖ్యలు చేశారు. మీరు సభకు రావాలి సమస్యలపై మాట్లాడాలి. బయట ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టానుసారం మాట్లాడడం సరికాదు. వైసీపీ లీడర్లు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేలు హెచ్చరించారు. 2019 నుంచి 2024 వరకు 5 సంవత్సరాలు రాష్ట్రం చీకటిలో ఉందన్నారు. జగన్ పుట్టగానే ఎంపీ గానో ఎమ్మెల్యే గానో పుట్టలేదని.. తండ్రి పదవి అడ్డంపెట్టుకుని అక్రమ ఆస్తుల సంపాదించింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు. బియ్యం దొంగలంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ రంగనాథ్ రాజు, పేర్ని నాని బియ్యం దొంగలు కాదా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ బియ్యం రవాణాని అరికట్టారన్నారు. 'నువ్వు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసావ్.. డయాఫ్రం వాల్ అంటే ఏంటో తెలియదు నీకు' అంటూ అంబటినిప్రశ్నించారు. కోట్లాది మంది రైతుల కుటుంబాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా నిలిచారన్నారు. జగన్ సొంత నియోజకవర్గంలో కూడా రైతులకు బాసటగా పవన్ కళ్యాణ్ నిలిచారని తెలిపారు. వైసీపీలాగా ప్రతిసారి ఎన్నికలకు ఒక స్టంట్ చేసే అలవాటు తమకు లేదన్నారు. కోడి కత్తి, గులకారాయి, బాబాయి హత్యని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చింది జగన్ అంటూ దుయ్యబట్టారు. ఋషికొండలో ప్యాలెస్ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు జగన్ ఆస్తులెంత.. లేనప్పుడు ఆస్తులెంత అని



నిలదీశారు. గత 5 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కూడా ఏ రోజు చెప్పలేదని మండిపడ్డారు. అధికారం ఇచ్చిన వారికి సేవ చేయడం మన బాధ్యత అని చెప్పుకొచ్చారు. జగన్ రాష్ట్రానికి, ఆయన నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్‌లు వైసీపీ ప్రారంభించిందని అన్నారు. హౌస్‌కు వచ్చి ప్రజాసమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైసీపీ నాయకులు మాట్లాడ దల్చుకుంటే రాజకీయంగా మాట్లాడాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. వైసీపీ ఉన్న 5 సంవత్సరాలు ఎన్ని పరిశ్రమలు తెచ్చారని.. ఈ ఆరు నెల్లోనే లోకేష్ ఎన్ని తెచ్చారు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం, అమరావతి విషయంలో తాము ఇచ్చిన హామీలు నిలుపుకుంటామని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలు పవన్ కళ్యాణ్ రైతులు కోసం సొంత డబ్బులు ఇచ్చారని... వైసీపీ ప్రజల సొమ్మును దిగమింగారంటూ వ్యాఖ్యలు చేశారు. సీబీఎన్, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు.

# ఉమ్మడి కడప జిల్లా కేసులో పోసానికి బెయిల్

**రెండ్రోజుల పోలీస్ కస్టడీకి నరసరావు పేట కోర్టు అనుమతి**

నరసరావుపేట,మార్చి7(సాక్ష్యం): నటుడు పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు అయింది. ఉమ్మడి కడప జిల్లాలోని ఓబులరెడ్డి పల్లె పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసులో మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. పోసానిని కస్టడీకి ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను మొబైల్ కోర్టు కొట్టి వేసింది. మరోవైపు పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలో పోసానిపై నమోదైన కేసులో మాత్రం ఆయనకు బెయిల్ మంజూరు చేయలేదు. అయితే పోసానికి రెండు రోజుల పాటు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తూ..



నరసరావుపేట కోర్టు శుక్రవారం అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో శని, ఆదివారాలు పోసానిని పోలీసులు విచారించనున్నారు. అయితే పోసాని కోరితే.. న్యాయవాది సమక్షంలో ఆయన్ని విచారించాలంటూ పోలీసుకు కోర్టు సూచించింది. ఇంకోవైపు.. పోసాని బెయిల్ పిటిషన్‌పై విచారణను సోమవారానికి కోర్టు వాయిదా వేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనపై తెదేపా నేత కిరణ్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో పోసానిని అదుపులోకి తీసుకున్న పల్నాడు పోలీసులు ఇటీవల నరసరావుపేట కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి మార్చి 13 వరకు రిమాండ్ విధించడంతో గుంటూరు జైలుకు తరలించారు. పోసాని కస్టడీ కోరుతూ నరసరావుపేట పోలీసులు పిటిషన్ వేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పోసానిని కస్టడీకి అనుమతిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.

# అమరావతి శ్రీవారి ఆలయంలో 15న శ్రీనివాస కళ్యాణం

**పోస్టర్ ఆవిష్కరించిన ఇవో శ్యామలరావు**

అమరావతి,మార్చి7(సాక్ష్యం): శ్రీనివాస కల్యాణం పోస్టర్‌ను తితిదే ఈవో శ్యామలరావు ఆవిష్కరించారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ... ' రాజధాని పరిధిలోని వెంకటపాలెంలో శ్రీవారి ఆలయం కోసం 25 ఎకరాలు ఇచ్చారు. 2018లో ఆలయ నిర్మాణం ప్రారంభించి 2022 జూన్‌లో పూర్తి చేశాం. శ్రీవారి వైభవం తెలియజేసేందుకు ఈనెల 15న వెంకటపాలెంలో శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.. దాదాపు 25వేల మందికిపై భక్తులు వస్తారని అంచనా. కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా వస్తున్నారు. శ్రీనివాస కల్యాణం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఈవో తెలిపారు.

# జనసేనలో వైసిపి మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక**

అమరావతి,మార్చి7(సాక్ష్యం): వైసీపీలో ఉన్న కొందరు ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, ప్రజాప్రతినిధులు ఇలా.. చాలా మంది ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీలో పలువురు నేతలు చేరిపోయారు.. ఇక, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా జనసేనలో చేరిపోయారు.. గతంలోనే వైసీపీకి రాజీనామా చేసిన ఆయన.. ఈ నెల 3వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా పెండెం దొరబాబు చేరికకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. శుక్రవారం అధికారికంగా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు.. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.. మరికొందరు నేతలు.. కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. కాగా, గత ఏడాది ఆగస్టులో వైసీపీకి రాజీనామా చేశారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. రెండు మూడు నెలలుగా పరిస్థితులు మారాయని.. అందుకే వైసీపీకి రాజీనామా చేశానని ఆయన స్పష్టం చేశారు.. నియోజకవర్గ అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు. ఇక, తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు.. అనుచరులు, కార్యకర్తలతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు.. ఆ తర్వాత పవన్ కల్యాణ్‌కు కలిసి జనసేనలో చేరికకు లైన్ క్లియర్ చేసుకున్న ఆయన.. తన అనుచరులతో కలిసి ఈ రోజు జనసేన గూటికి చేరారు.. ఇక, 2019 ఎన్నికల్లో పిఠాపురం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు దొరబాబు.. అయితే 2024లో జరిగిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి జనసేనాని పవన్ కల్యాణ్ బరిలోకి దిగడంతో.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న దొరబాబుకు వైఎస్ జగన్ టికెట్ నిరాకరించారు. పవన్‌పై పోటీగా వంగా గీతను బరిలోకి దింపారు.. కానీ, ఈ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ గ్రాండ్ విక్టరీ కొట్టిన విషయం విదితమే. తాజా పరిణామాలతో పిఠాపురంలో ఎలాంటి రాజకీయ వాతావరణం ఉంటుందో వేచిచూడాలి.

# టీడీఆర్ బాండ్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు

**విజిలెన్స్, సీఐడీలతో విచారణ చేయిస్తాం**

**అసెంబ్లీలో సభ్యులకు మంత్రి నారాయణ సమాధానం**

అమరావతి,మార్చి7(సాక్ష్యం): గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగాయని మంత్రి నారాయణ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. ఈ బాండ్ల కొనుగోలులో జరిగిన అక్రమాలపై విజిలెన్స్, సీఐడీలతో విచారణ చేయిస్తామన్నారు. వాటి నుంచి నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తణుకు, తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కొనుగోలులో అక్రమాలు జరిగాయి. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉంటే.. రూ.754 కోట్లకు బాండ్లు ఇచ్చారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. ప్రస్తుతం 965 టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. మూడు నెలల్లోపు వీటి అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తాం' అని నారాయణ తెలిపారు. విశాఖలో టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరుగుతోందని.. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో టీడీఆర్ బాండ్లపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు జరిగాయని.. ఒక్క విశాఖలోనే కాదు తణుకు, తిరుపతిలో కూడా అక్రమాలు చేశారని చెప్పారు. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉన్న చోట రూ.754 కోట్లకు బాండ్లు జారీ చేశారని తెలిపారు.రూరల్ ఏరియాలో భూమి తీసుకుని పట్టణంలో ఉన్న ఇంటి వాల్యూతో బాండ్లు ఇచ్చారన్నారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 బాండ్లు జారీ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో అక్రమాలు జరగడంతో తాము వచ్చిన తర్వాత ఐదు నెలలు బాండ్లు జారీ నిలిపివేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్‌లు, విశాఖలో 266 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. మూడు నెలల్లోగా టీడీఆర్ బాండ్ల అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ కింద చేపట్టిన ప్రాజెక్టులపై అసెంబ్లీలో మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. 2007లో ఎంఐజీ ఇళ్లు అభివృద్ధి చేసేలా రాజీవ్ స్వగృహ ప్రాజెక్ట్ తీసుకొచ్చామన్నారు. అనంతపురం, కర్నూలులో ప్రాజెక్ట్ పూర్తి అయిందని... మిగిలిన చోట్ల పెండింగ్‌లో ఉందన్నారు. మొత్తం 571.69 ఎకరాల్లో ఈ ప్రాజెక్ట్ కొనసాగుతోందని తెలిపారు. ధరల విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పలు ప్రతిపాదనలు ఇచ్చిందన్నారు. అయితే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను రద్దు చేయాలంటే న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్ట్ అమల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చించి ఎలా ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఎక్సైజ్ కమిషనరేట్‌లో చదలవాడ రచ్చ

**టిడిపి అధిష్టానం సీరియస్...వివరణకు ఆదేశం**

అమరావతి,మార్చి7(సాక్ష్యం): పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారంపై తెదేపా అధిష్ఠానం సీరియస్ అయింది. గురువారం ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో చదలవాడ హల్‌చల్ చేశారు. ఆయన వ్యవహరించిన తీరు సరికాదని పార్టీ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటనపై వివరణ ఇవ్వాలని తెదేపా కేంద్ర కార్యాలయం ఆదేశించింది. అరవిందబాబు ఎక్సైజ్ కమిషనరేట్‌లో గురువారం సాయంత్రంరచ్చ రచ్చ చేశారు. ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్ లేని సమయంలో ఆయన ఛాంబర్‌లోకి ప్రవేశించి రభస చేశారు. తొలుత యాంటీ రూమ్ లోపలికి వెళ్లి దిండ్లు తెచ్చుకున్నారు. ఛాంబర్‌లో కొంతసేపు సోఫాపై కూర్చున్న ఆయన ఆ తర్వాత నేలపై పడుకొని తాను చెప్పినట్లుగా ఆదేశాలివ్వాలంటూ భీష్మించారు. ఎక్సైజ్ ఉన్నతాధికారులు పదే పదే ఆయనకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా వినలేదు. దీంతో ప్రభుత్వ, పార్టీ పెద్దల దృష్టికి ఈ విషయం వెళ్లింది. ఆయన్ను ఎక్సైజ్ కమిషనరేట్ నుంచి వెనక్కి రావాలని చెప్పేందుకు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఫోన్ చేసినా.. అరవిందబాబు స్పందించలేదు. గురువారం మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకూ ఈ హడావుడి, రభస చోటుచేసుకుంది. నరసరావుపేటలోని ఏపీఎస్‌బీసీఎల్‌కు చెందిన ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న 10 మంది పొరుగు సేవల ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో తాను చెప్పిన వారిని నియమించాలంటూ ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్‌కు మధ్యాహ్నం 1 గంట సమయంలో వినతిపత్రమిచ్చారు. తాను మళ్లీ గంటలో వస్తానని అప్పటికంతా కొత్త వారికి నియామక ఉత్తర్వులు సిద్ధం చేయాలని ఆదేశించారు. వినతిని పరిశీలిస్తామని కమిషనర్ చెప్పినా లెక్కచేయకుండా బయటకు వెళ్లిపోయారు. ఆ తర్వాత మధ్యాహ్నం 3 గంటల సమయంలో కమిషనరేట్‌కు వచ్చారు. ఆ సమయంలో కమిషనర్ అందుబాటులో లేరు. సిబ్బంది అదే విషయాన్ని అరవిందబాబుకు చెప్పినా ఆయన వినకుండా.. ఛాంబర్ లోపలికి వెళ్లి రచ్చరచ్చ చేశారు. చివరికి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలంటూ నరసరావుపేట డిపో మేనేజర్‌కు ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలు పంపించడంతో శాంతించి.. ఛాంబర్ నుంచి అరవిందబాబు బయటకు కదిలారు.



# రోహిత్ వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేయాలి

### ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం సరికాదు
### దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్


**భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కొంతకాలంగా డిఫరెంట్ అప్రోచ్ ఫాలో అవతున్న సంగతి తెలిసింది. ప్రత్యర్థి ఎవరైనా, ఏ గేమ్ అయినా, ధాటిగా బ్యాటింగ్ చేసి జట్టుకు ఫ్లైయింగ్ స్టార్ట్ ఇస్తున్నాడు. అయితే దీని వల్ల చాలాకాలంగా తను 20- 40 పరుగుల మధ్యే ఔటవుతున్నాడు. తాజాగా హెడ్ కోచ్ గౌతం గంభీర్ కూడా దీన్ని సమర్థించాడు. రోహిత్ అందించే స్టార్ట్ తమకెంతో అవసరమని వ్యాఖ్యానించాడు. తన నుంచి ఇలాంటి ఇన్నింగ్సే కోరుకుంటున్నాట్లు పేర్కొన్నాడు. అయితే తాజాగా దీనిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తప్పుబట్టాడు. రోహిత్ ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం సరికాదని, తను వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేస్తే జట్టుకే మంచిదని వ్యాఖ్యానించాడు.**

ఏ బ్యాటర్ కైనా, 25- 30 పరుగులు చేస్తే ఆనందంగా ఉండదని, వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసి పరుగులు భారీగా సాధించాలని ఉంటుందని పేర్కొన్నాడు. రోహిత్ చాలా ప్రతిభావంతుడైన ప్లేయరని, అతడు ఎక్కువ సేపు క్రీజులో ఉంటే మ్యాచ్ ను ప్రత్యర్థి నుంచి దూరం చేస్తాడని గావస్కర్ గుర్తు చేశాడు. 25 ఓవర్లపాటు బ్యాటింగ్ చేస్తే ఇండియా కచ్చితంగా 180-200 పరుగులు చేస్తుందని, అప్పటికి ఒకట్రెండు వికెట్లు కోల్పోయినా, తర్వాత బ్యాటర్ల సహకారంతో ఇండియా 350 పరుగుల మార్కును ఈజీగా చేరుకోగలదని పేర్కొన్నాడు. అలా చేస్తే టీమిండియాకి తిరుగుండదని వ్యాఖ్యానించాడు. రోహిత్ దగ్గర చాలా షాట్లు ఉన్నాయని, మిగతా బ్యాటర్ల కంటే బంతిని బాగా టైమ్ చేయగల సామర్థ్యం అతని సొంతమని ప్రశంసించాడు. అలాంటి బ్యాటర్ ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించాడు. చాలా తక్కువ పరుగులకే ఎక్కువ సార్లు ఔటవడం రోహిత్ కు కూడా నచ్చబోదని గావస్కర్ పేర్కొన్నాడు. ఏ బ్యాటర్ అయినా సుదీర్ఘంగా బ్యాటింగ్ చేయడానికి మొగ్గు చూపుతాడని, అనవసర దూకుడు కన్నా వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేస్తేనే వన్డేల్లో భారీ స్కోర్లు సాధించవచ్చని పేర్కొన్నాడు. మరోవైప వన్డేల్లో సుదీర్ఘమైన బ్యాటింగ్ చేయగల సత్తా రోహిత్ కు ఉంది. వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు 264 పరుగుల రికార్డు రోహిత్ పేరిటే ఉంది. అలాగే మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ప్లేయర్ గా రోహిత్ రికార్డులకెక్కాడు. దీంతో రోహిత్ సుదీర్ఘంగా బ్యాటింగ్ చేసి, సెంచరీలు సాధించాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న భారత్.. లీగ్ దశతోపాటు సెమీస్ లోనూ అజేయంగా నిలిచి, ఫైనల్ కు చేరుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో మాజీ చాంపియన్ న్యూజిలాండ్ ను తలపడనుంది. ఇక ఇప్పటివరకు జరిగిన రెండు ఐసీసీ ఫైనల్స్ లోనూ కివీస్ చేతిలో భారత్ ఓడిపోయింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 ఐసీసీ వరల్డ్ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్స్ లోనూ ఇండియా ఓడిపోయింది. ఆదివారం జరిగే మ్యాచ్ లో గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది.

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణపై డేవిడ్ మిల్లర్ అసంతృప్తి

### ఐసీసీ షెడ్యూలింగ్ ఓటమికి కారణమంటూ సంచలన వ్యాఖ్యలు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఓటమి అనంతరం ప్రొటీస్ జట్టు విధ్వంసకర ఆటగాడు డేవిడ్ మిల్లర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఐసీసీ షెడ్యూలింగ్ సరిగ్గా లేదని విమర్శలు ఎక్కుపెట్టాడు. గందరగోళపు షెడ్యూలింగ్ వల్లనే తాము ఓడిపోవల్సి వచ్చిందని వివరించడం చర్చనీయాంశంగా మారింది. లాహోర్ వేదికగా మార్చ్ 5 బుధవారం జరిగిన రెండవ సెమీఫైనల్స్‌లో దక్షిణాఫ్రికా జట్టు న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. చోకర్స్ ముద్రను మరోసారి రుజువు చేసుకుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 362 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రొటీస్ జట్టు ముందు ఉంచింది. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు 9 వికెట్లు కోల్పోయి 312 పరుగులే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ ఆట




విధ్వంసకరంగా మారింది. 67 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. టోర్నీలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ చేసినా లాభం లేకపోయింది. సెమీస్‌కు ముందు షెడ్యూలింగ్ స్పష్టత లేకపోవడంతో దక్షిణాఫ్రికా జట్టుకు తీవ్రమైన ప్రయాణ భారం ఎదురైంది. ఎందుకంటే రెండవ సెమీఫైనల్ లాహోర్‌లో మార్చ్ 5న జరిగింది. కానీ రెండవ సెమీఫైనల్ ఎవరెవరి మధ్య అనేది కాకపోయినా ఎక్కడ అనేది అంతకు ముందు ఆదివారం జరిగిన కివీస్ వర్సెస్ ఇండియా మ్యాచ్ తరువాతే స్పష్టత వచ్చింది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో కివీస్ గెలిచి ఉంటే దక్షిణాఫ్రికా సెమీఫైనల్స్ ఇండియాతో దుబాయ్‌లో ఆడాల్సి వచ్చేది. ఒకవేళ అదే జరిగితే ఆలస్యం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రొటీస్ జట్టు ఆదివారం ఉదయానికే దుబాయ్ చేరుకుంది. ఎందుకంటే తొలి సెమీఫైనల్ దుబాయ్‌లో మంగళవారం అంటే మార్చ్ 4న ఉంది. కానీ ఆదివారం మ్యాచ్‌లో ఇండియా గెలవడంతో దక్షిణాఫ్రికా జట్టు తిరిగి పాకిస్తాన్ లాహోర్‌కు చేరాల్సి వచ్చింది. ఇదంతా షెడ్యూలింగ్ గందరగోళం వల్ల జరిగిందని చెప్పుకొచ్చాడు. సెమీఫైనల్ చేరే జట్టుని బట్టి మ్యాచ్ ఎక్కడ జరుగుతుందో షెడ్యూల్ చేయడం సరైంది కాదనేది డేవిడ్ మిల్లర్ అభిప్రాయం. అందుకే ప్రయాణ బడలిక, అలసట కారణంగా మ్యాచ్‌పై ఏకాగ్రత లోపించిందన్నాడు. ఇక ఫైనల్‌లో తమ మద్దతు పూర్తిగా న్యూజిలాండ్ జట్టుకే ఉంటుందన్నాడు డేవిడ్ మిల్లర్. షెడ్యూలింగ్ లోపం కారణంగా ఈ టోర్నీలో ఇతర జట్లు కూడా ఇబ్బంది పడ్డాయి.

## ఫైనల్ మ్యాచ్‌కు రిఫరీ అంపైర్ల ప్రకటన

- జొయల్ విల్సన్ థర్డ్ అంపైర్ గా నియామకం
- ఫీల్డ్ అంపైర్లుగా రాఫెల్, ఇల్లింగ్‌వర్త్

ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురుచూస్తోంది. దుబాయ్ వేదికగా భారత్- న్యూజిలాండ్ మార్చి 09న టైటిల్ కోసం తలపడనున్నాయి. ఇరుజట్లు విజయం కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలెట్టేశాయి. అటు మ్యాచ్ నిర్వహణ కోసం కూడా ఐసీసీ పనులు ప్రారంభించింది. ఈ క్రమంలో ఫైనల్ మ్యాచ్‌కు రిఫరీలుగా వ్యవహరించనున్న అంపైర్ల పేర్లను శుక్రవారం ప్రకటించింది. అంతర్జాతీయ అంపైర్లు రాఫెల్, ఇల్లింగ్‌వర్త్ ఫైనల్ మ్యాచ్‌లో ఫీల్డ్ అంపైర్లుగా వ్యవహరించనున్నారు. జొయల్



విల్సన్ థర్డ్ అంపైర్ కాగా, కుమార ధర్మసేనను ఫోర్త్ అంపైర్‌గా ఐసీసీ నియమించింది. ఇక రాజన్ మదుగలే మ్యాచ్ రిఫరీగా వ్యవహరించనున్నారు. ఈ అంపైర్లందరూ ఐసీసీ ఎలైట్ ఎమిరేట్స్ ప్యానెల్ మెంబర్లే. అయితే ఈ మ్యాచ్‌కు ఫీల్డ్ అంపైర్‌గా వ్యవహరించనున్న ఇల్లింగ్ వర్త్ నాలుగుసార్లు ఐసీసీ అంపైర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ గెలుచుకున్నాడు. అంతేకాకుండా గతేడాది వెస్టిండీస్‌లో జరిగిన టీ20 ఫైనల్ మ్యాచ్‌కు కూడా ఇల్లింగ్ వర్త్ అంపైర్‌గా ఉన్నాడు. ఆ మ్యాచ్‌లో భారత్ ఓటమి అంచుల్లో నుంచి బయటపడి అనూహ్యంగా విజయం సాధించింది. దీంతో భారత్ లక్కీ ఛార్మ్ ఇల్లింగ్‌వర్త్ ఉన్నాడులే అంటూ ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు. ఇంటర్నేషనల్ ఫేమస్ ఫీల్డ్ అంపైర్ రిచర్డ్ కెటిల్ బోరాగ్ఈ ఫైనల్‌లో అంపైరింగ్ చేయడం లేదు. దీంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో 'భారత్‌కు శుభసూచకం' అంటూ మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. అయితే గత కొన్నేళ్లుగా ఐసీసీ ఈవెంట్లలో టీమ్‌ఇండియా ఆడిన నాకౌట్ మ్యాచ్ లన్నింటిలోనూ కెటిల్ బోరాగ్ ఫీల్డ్ అంపైర్‌గా ఉన్నారు. దురదృష్టవశాత్తు భారత్ అన్నింట్లోనూ ఓడి ఇంటిబాట పట్టింది. ఇక 2024 టీ20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో రిచర్డ్ లేడు. ఆ మ్యాచ్‌లో భారత్ నెగ్గి విశ్వవిజేతగా నిలిచింది. దీంతో ఆయన లేకపోవడమే టీమ్‌ఇండియాకు కలిసొస్తుందంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఇక ఈ ఫైనల్ మ్యాచ్ ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కానుంది.

## సునీల్ ఛెత్రి మళ్లీ వచ్చేస్తున్నాడు

### రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న ఫుట్‌బాల్ ఆటగాడు

భారత ఫుట్‌బాల్ లెజెండరీ ప్లేయర్ సునీల్ ఛెత్రి తన రిటైర్మెంట్ నిర్ణయంపై యూ టర్న్ తీసుకున్నాడు. మళ్లీ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రకటించాడు. ఫిఫా ఆధ్వర్యంలో ఈ నెలలో జరగనున్న అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఛెత్రి మళ్లీ బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు ఆల్ ఇండియా ఫుట్‌బాట్ ఫెడరేషన్ సోషల్ మీడియాలో ప్రకటించింది. ఫిఫా ఆధ్వర్యంలో ఈనెలలో 'ఇంటర్నేషనల్ విండో' జరగనుంది. పలు టోర్నీల్లో క్వాలిఫై అవ్వడం కోసం దీన్ని నిర్వహిస్తారు. ఈ నెల 19న మాల్దీవులతో జరగనున్న ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్ జట్టు ఆడనుంది. ఇక 2027లో జరగనున్న %ూఖీజ% ఆసియా కప్‌లో అర్హత సాధించేందుకు భారత జట్టు ఈనెల 25న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. కాగా, ఈ స్టార్ ఆటగాడు గతేడాది జూన్‌లో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికాడు. చివరిసారిగా 2024 ఫిఫా వరల్డ్‌కప్ క్వాలిఫైయర్స్‌లో జూన్ 6న కువైట్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇక ఆ తర్వాత ఇండియన్ సూపర్ లీగ్‌లో బెంగళూరు ఎఫ్‌సీ తరఫున ఆడుతున్నాడు. 19 ఏళ్ల పాటు జాతీయ జట్టుకు సుదీర్ఘంగా ఆడిన సునీల్ ఛెత్రి తన కెరీర్‌లో ఎన్ని అత్యుత్తమ రికార్డులు నమోదు చేశాడు. భారత్ తరఫున అత్యధిక గోల్స్ (95) చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఓవరాల్‌గా ప్రపంచవ్యాప్తంగా అత్యధిక గోల్స్ చేసిన లిస్ట్‌లో ఛెత్రి నాలుగో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు ఈ జాబితాలో పోర్చుగల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో (128 గోల్స్, 205 మ్యాచ్ ల్లో) టాప్‌లో ఉండగా, ఇరాన్ ప్లేయర్ అలీ డే (108 గోల్స్, 148 మ్యాచ్‌ల్లో) రెండు, అర్జెంటినా స్టార్ లియోనల్ మెస్సీ (106, 180 మ్యాచ్ ల్లో) మూడో స్థానంలో ఉన్నారు.







- దుబాయ్ వేదికగా మార్చి 09న టైటిల్ పోరు
- భారత్- న్యూజిలాండ్ మధ్య తుది సమరం
- అందరి దృష్టి విలియమ్సన్, విరాట్ పైనే..
- చరిత్ర సృష్టించనున్న విరాట్ కోహ్లీ
- **ఫైనల్ పోరుకు వర్షం అడ్డంకి..**



# ఫైనల్ మ్యాచ్ కోసం ఎదురుచూపు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మార్చి 9న దుబాయ్‌లో జరుగుతుంది. ఇక్కడ టీం ఇండియా ఈ పోటీలో ఆడిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఇది కాకుండా, భారత జట్టు తన చివరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను కూడా ఓడించింది. మొత్తం మీద, అనుభవం, నైతికత రెండింటిలోనూ రోహిత్ శర్మ సేన కివీస్ కంటే ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ ఫైనల్ మ్యాచ్ పాకిస్తాన్ గడ్డపై ఆడి ఉంటే, అది న్యూజిలాండ్‌కు లాభదాయకంగా ఉండేదని కొంతమంది చెబుతున్నారు. ఎందుకంటే, ఇటీవల బ్లాక్ క్యాప్స్ టీం పాకిస్తాన్ గడ్డపై వరుసగా 7 మ్యాచ్‌లను గెలిచింది. ఇది రికార్డు సమం చేయడం లాంటిది. ఫిబ్రవరి 2006 నుంచి జూన్ 2008 వరకు పాకిస్తాన్‌లో టీం ఇండియా వరుసగా 7 మ్యాచ్‌లలో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక రెండవ సెమీఫైనల్లో న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాను 50 పరుగుల తేడాతో ఓడించి, ఫైనల్ చేరుకుంది. ఐసీసీ నాకౌట్ పోటీల ఫైనల్లో ఒత్తిడిని మెరుగ్గా నిర్వహించే జట్టు విజేత అవుతుంది. టీం ఇండియా ఐదుసార్లు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు అర్హత సాధించగా, న్యూజిలాండ్ మూడోసారి ఫైనల్‌కు చేరుకుంది. మార్చి 9న ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తొలి సీజన్‌లో న్యూజిలాండ్‌పై ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి భారత జట్టుకు ఒక సువర్ణావకాశం ఉంది. న్యూజిలాండ్ సంచలనం రచిన్ రవీంద్ర ఇప్పటివరకు ఐదు వన్డే సెంచరీలు సాధించాడు. ఈ ఐదు సెంచరీలు ఐసీసీ టోర్నమెంట్లలో మాత్రమే వచ్చాయి. రవీంద్ర విషయంలో భారత జట్టు జాగ్రత్తగా ఉండాలి. దీనితో పాటు, ఇప్పటివరకు ఐసీసీ పోటీలలో నాలుగు సెంచరీలు సాధించిన కేన్ విలియమ్సన్ కూడా సవాలును అందించడానికి సిద్ధంగా ఉన్నాడు. ప్రస్తుత టోర్నమెంట్‌లో భారత్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ కూడా ఆడాడు. విలియమ్సన్, విరాట్ కోహ్లీ బ్యాట్స్ సరైన సమయంలో గర్జిస్తున్నాయి. ఫైనల్‌లో ఈ ఇద్దరు దిగ్గజాల మధ్య జరిగే ఘర్షణ కూడా రెండు జట్లకు చూడదగ్గదే అవుతుంది. ఐసీసీ ఈవెంట్లలో భారత్ %-% న్యూజిలాండ్ జట్ల హెడ్ టు హెడ్ రికార్డులను పరిశీలిస్తే, ఇరుజట్లు రెండుసార్లు తలపడ్డాయి. ఇందులో న్యూజిలాండ్ పైచేయి సాధించింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో, 2021 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రెండోసారి టైటిల్ కోసం రెండు జట్లు తలపడ్డాయి. కివీస్ జట్టు రెండు సార్లు గెలిచింది. ఇలాంటి పరిస్థితిలో, రాబోయే మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇదే ధోరణిని కొనసాగిస్తుందా లేదా భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంటుందా అనేది చూడాలి. భారత స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ మార్చి 9ని తనకు చారిత్రాత్మక రోజుగా మార్చుకోగలడు. అతను ప్రపంచ రికార్డు సృష్టించడానికి కొన్ని పరుగుల దూరంలో ఉన్నాడు. న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచే అవకాశం ఉంది. ఇందుకుగాను కోహ్లీకి 46 పరుగులు మాత్రమే అవసరం. దీంతో ఈ టోర్నమెంట్ చరిత్రలో 791 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టనున్నాడు. విరాట్ ఇప్పటివరకు 17 మ్యాచ్‌ల్లో 746 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 6 అర్ధ సెంచరీలు ఉన్నాయి. విరాట్ క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టి ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా మారడమే కాకుండా, ఈ టోర్నమెంట్‌లో 800 పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా నిలిచే అవకాశం కూడా ఉంది. ప్రపంచంలో ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఈ మైలురాయిని చేరుకోలేకపోయాడు. విరాట్ కోహ్లీ పాకిస్తాన్ (100 నాటౌట్), ఆస్ట్రేలియా (84 పరుగులు) పై అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. 36 ఏళ్ల కోహ్లీ ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో ఒక భారీ ఘనతను సాధించాడు. వన్డేల్లో రన్-ఛేజ్‌లలో అతను 8000 పరుగుల మార్కును దాటాడు. ఈ ఘనతను సాధించడానికి అతను 159 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో లక్ష్యాన్ని ఛేదిస్తూ ఇన్ని పరుగులు చేసిన రెండవ బ్యాట్స్‌మన్‌గా మారాడు. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో అత్యధిక పరుగులు చేసిన వారిలో సచిన్ టెండూల్కర్ మొదటి స్థానంలో ఉన్నాడు. మాస్టర్ బ్లాస్టర్ 232 ఇన్నింగ్స్‌లలో 8720 పరుగులు చేశాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ 6115 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. పరుగుల వేటలో అత్యంత వేగంగా 8000 పరుగులు సాధించిన బ్యాట్స్‌మన్ కోహ్లీ. ఈ విషయంలో అతను టెండూల్కర్‌ను విడిచిపెట్టాడు. నిజానికి, భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ దుబాయ్‌లో జరగాల్సి ఉంది. అక్కడ వర్షం పడే అవకాశం లేదు. అయితే, ఏదైనా సందర్భంలో వాతావరణం చెడుగా ఉంటే లేదా మ్యాచ్ రద్దు చేస్తే.. ఏ జట్టు ఛాంపియన్ అవుతుంది, భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్ సమయంలో వర్షం పడితే, రిజర్వ్ డే ఏర్పాటు చేసుకునే నిబంధన ఉంది. దీనిలో ఆట మొదటి రోజు ఆగిపోయిన చోటు నుంచి ప్రారంభమవుతుంది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్‌లో ఫలితం రావాలంటే, కనీసం 25 ఓవర్లు ఆడటం అవసరం. ఆ తర్వాత %ఋూ% ఆధారంగా ఫలితాన్ని ప్రకటిస్తారు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్ టై అయితే, ఐసీసీ సూపర్ ఓవర్‌కు కూడా అవకాశం కల్పించింది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్‌లో రెండు రోజులూ వర్షం పడి, ఏదైనా కారణం చేత ఫలితం నిర్ణయించబడకపోతే, భారత్, న్యూజిలాండ్ రెండు జట్లను ఉమ్మడి విజేతలుగా ప్రకటిస్తారు. మరోవైపు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్ గురించి మాట్లాడితే, ఇప్పుడు అది దుబాయ్ మైదానంలో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరుగుతుంది. 25 సంవత్సరాల క్రితం చివరిసారిగా టీం ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోయింది. ఇప్పుడు ఈ ఓటమికి టీం ఇండియా ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది.

## అంచం అప్సరసే..



ఈ మధ్య హీరోయిన్స్ సోషల్ మీడియలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తమ అభిమానులతో ముచ్చటిస్తున్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు తన ఫ్యాన్స్ కు వరస ఫొటోషూట్స్‌తో మంచి కిక్కి ఇస్తున్నారు. ఈ క్రమలోనే బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ కూడా తన అందచందాలతో ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో తన అందాలతో మతిపొగొడుతుంది. మరి వాటిపై ఓ లుక్ వేద్దాం పదండి! బాలీవుడ్ బ్యూటీ సీనియర్ స్టార్ హీరోయిన్, సోనమ్ కపూర్ గురించి, ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 2007లో సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా అనే సినిమా ద్వారా బాలీవుడ్ వెండితెరపైకి అడుగు పెట్టింది ఈ ముద్దుగుమ్మ. అనిల్ కపూర్ కుమార్తె అయిన ఈ బ్యూటీ అనతి కాలంలోనే వరసగా సినిమాలు చేస్తూ, స్టార్ స్టేటస్ అందుకుంది. తన నటన, అందంతో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తన అందంతో కుర్రకారును మాయ చేస్తుంటుంది. వైట్ అండ్ గోల్డ్ డ్రెస్‌లో సోనమ్ కపూర్ అదిరిపోయిందంటూ తన ఫ్యాన్స్ నెట్టింట కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. కాగా, మీరు కూడా ఈఫొటోస్ పై ఓ లుక్ వేయండి మరి.



## 'బందీ' సినిమాను ఆదరించి విజయాన్ని అందించిన
# ఆడియెన్స్‌కు థాంక్స్..

సక్సెస్ మీట్‌లో హీరో ఆదిత్య ఓం

విలక్షణ నటుడు ఆదిత్య ఓం బందీ అనే చిత్రంతో గత వారం ఆడియెన్స్‌ను పలకరించిన సంగతి తెలిసిందే.రఘు తిరుమల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని గల్లీ సినిమా బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి థియేటర్లో ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బందీ మంచి విజయాన్ని సాధించడంతో చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. 'బందీ సినిమా అద్భుతంగా ఉంది. పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో తీసిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాకు ఇంకా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఆదిత్య ఓం ఎంతో విలక్షణ నటుడు. యూపీ నుంచి ఇక్కడకు వచ్చి తన ప్యాషన్‌తో పని చేస్తున్నారు. బందీ విజువల్స్, కెమెరా వర్క్ అద్భుతంగా ఉంది. రఘు తిరుమల మంచి పాయింట్‌తో సినిమాను చేశారు. అందరినీ ఆకట్టుకున్న ఈ చిత్రం మరింత ముందుకు వెళ్లాలి. కమర్షియల్‌గా బందీ సినిమా ఆడటం ఆనందంగా ఉంది' అని అన్నారు. రఘు తిరుమల మాట్లాడుతూ.. 'మా లాంటి కొత్త వాళ్లని ఆదిత్య ఓం గారు చాలా బాగా ఎంకరేజ్ చేశారు. ఆయన సహకారంతోనే ఈ మూవీని ఇంత బాగా తీయగలిగాం. ఆయన లేకపోతే ఈ సినిమానే లేదు. వెంకటేశ్వర రావు దగ్గు ఈ మూవీని చూసి ఎంతో ఎగ్జైట్ అయ్యారు. ఈ సినిమాలో మ్యూజిక్, విజువల్స్ గురించి అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇంతలా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. ఆదిత్య ఓం మాట్లాడుతూ.. 'బందీ సినిమాను అందరూ ఆదరిస్తున్నారు.

మీడియా ఇంకా సపోర్ట్ చేస్తే మరింత మందికి చేరుతుంది.

ప్రస్తుతం పర్యావరణ అసమతుల్యత వల్ల ఎలాంటి అనర్థాలు జరుగుతున్నాయో అందరికీ తెలిసిందే. మంచి సందేశాన్ని ఇచ్చే బందీని ఇంత బాగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్. ఇలానే సపోర్ట్ చేస్తూ ఉంటే మరిన్ని మంచి చిత్రాలతో ఆడియెన్స్‌ను మెప్పించే ప్రయత్నం చేస్తాను. మా సినిమాను ఇంతలా ఆదరించి సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.

## 'జాక్' నుంచి ఫస్ట్ సింగిల్ 'పాబ్లో నెరుడా' రిలీజ్



బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం 'జాక్ – కొంచెం క్రాక్'. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్‌తో అంచనాలు పెరిగాయి. ఫుల్ లెంగ్త్ ఎంటర్టైన్మెంట్‌తో పాటుగా ఏదో కొత్త పాయింట్‌ను చెప్పబోతోన్నారని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. ఇక ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. 'పాబ్లో నెరుడా' అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలి రచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఇక జానీ మాస్టర్ కొరియోగ్రఫీ మరింత అట్రాక్షన్‌గా నిలిచింది. కలర్ ఫుల్‌గా కనిపించే ఈ పాటకు బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా సెట్ అయింది. సిద్ధు నుంచి ఎనర్జిటిక్ సాంగ్‌ను చిత్రయూనిట్ రిలీజ్ చేసి అతని అభిమానుల్ని ఆకట్టుకుందని చెప్పొచ్చు. హీరో పరిచయం గీతంతో అంచనాల్ని మరింతగా పెంచేసినట్టు అయింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడిగా ఈ చిత్రంలో వైష్ణవి చైతన్య నటించారు. అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ మీద బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఏప్రిల్ 10న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

## ఘనంగా "ల్యాంప్" సినిమా
# ప్రీ రిలీజ్ ఈవెంట్

ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

వినోద్ నువ్వుల, మధుప్రియ, కోటి కిరణ్, అవంతిక, నాగ్ రజినీరాజ్, నాగేంద్ర సీహెచ్, వైవీ రావు కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా ల్యాంప్. ఈ చిత్రాన్ని చరిత సినిమా ఆర్ట్స్ బ్యానర్ పై జీవీఎన్ శేఖర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఎస్ జనార్థన్ రెడ్డి, పి. నవీన్ కుమార్ రెడ్డి కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు. రాజశేఖర్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ల్యాంప్ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నటుడు నిర్మాత మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మురళీ మోహన్ మాట్లాడుతూ – ల్యాంప్ సినిమా కంటెంట్ బాగుంది. సినిమా బాగుంటుందనే అనిపిస్తోంది. ఈ రోజు తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న చిత్రాలకు ఆదరణ లేక చీకటి అలుముకుంది. ఇలాంటి చీకట్లను పోగొట్టి వెలుగు నింపే దీపం ఈ ల్యాంప్ సినిమా కావాలి. సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ – ల్యాంప్ సినిమా విజువల్స్, మేకింగ్ బాగున్నాయి. సినిమా తప్పకుండా మంచి సక్సెస్ కావాలి. చిన్న చిత్రాలు ఆదరణ పొందితేనే కొత్త టాలెంట్ పరిశ్రమకు వస్తుంది. నా బెస్ట్ విశెస్ ల్యాంప్ సినిమా టీమ్ కు అందిస్తున్నా. అన్నారు.

నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ – ల్యాంప్ సినిమా గురించి నాకు తెలుసు. ఈ సినిమా గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఒక చిన్న సినిమా మంచి రిలీజ్ కు రావడమే సక్సెస్. ఈ ల్యాంప్ సినిమా థియేటర్స్ లో ప్రేక్షకుల ఆదరణ పొంది...ఈ టీమ్ అందరికీ విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా. అన్నారు.

నిర్మాత రామసత్యనారాయణ మాట్లాడుతూ– ల్యాంప్ సినిమా బ్యానర్ లో గతంలో ఏడు చేపల కథ సినిమా వచ్చింది. ఆ సినిమా కొన్న డిస్ట్రిబ్యూటర్స్ అందరూ లాభాలు చూశారు. ఈ ల్యాంప్ సినిమా కూడా అలాగే సక్సెస్ కావాలి. ఈ రోజుల్లో రెండు వారాలు సినిమా ఆడితే సూపర్ హిట్. ఈ మూవీ వారం ప్రదర్శింపబడినా సూపర్ హిట్ అయినట్లే. 150 థియేటర్స్ లో రిలీజ్ అవుతున్న ల్యాంప్ సినిమా ఇప్పటికే సక్సెస్ అయినట్లు అనిపిస్తోంది. అన్నారు.

నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ – ఈ రోజు ఇండస్ట్రీలో పెద్ద పొజిషన్ లో ఉన్న దర్శకులు, నిర్మాతలు, నటీనటులు అందరూ చిన్న చిత్రాలతో పరిచయం అయినవారే. ఈ ల్యాంప్ మూవీ నుంచి కూడా ఫ్యూచర్ స్టార్స్ రావాలని కోరుకుంటున్నా. సినిమా కంటెంట్ బాగుంది. మంచి సక్సెస్ అయి చిన్న చిత్రాలకు హుషారు తీసుకురావాలి. అన్నారు.



దర్శకుడు రాజశేఖర్ రాజ్ మాట్లాడుతూ – ల్యాంప్ సినిమా మేకింగ్ లో ఎన్నో కష్టాలు పడ్డాం. చాలాసార్లు ఈ దీపం ఆరిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నో తుఫానులు గాలి వానలు వచ్చాయి. అయినా ఈ మూవీని కాపాడుకుంటూ వచ్చాం. మా మూవీని థియేట్రికల్ గా రిలీజ్ కు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. ఈరోజు ఇంతమంది పెద్దలు మా మూవీ టీమ్ ను బ్లెస్ చేసేందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు. అన్ని ఎలిమెంట్స్ ఉన్న మంచి కమర్షియల్ మూవీ ల్యాంప్. మీరంతా ఈ నెల 14న థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరో వినోద్ నువ్వుల మాట్లాడుతూ – దర్శకుడు రాజ్ నాకు ఈ కథ చెప్పగానే మరో ఆలోచన లేకుండా మూవీ చేస్తానని ఒప్పుకున్నాను. ల్యాంప్ కథ అంత బాగా నచ్చింది. దర్శకులు చెప్పినట్లు ఈ మూవీ షూటింగ్ టైమ్ లో ఎన్నో ప్రాబ్లమ్స్ వచ్చాయి. అయినా మా మూవీని ఆగకుండా చేసుకుంటూ వచ్చాం. అందుకు మా టీమ్ ఎంతో సపోర్ట్ చేసింది. వారందరికీ థ్యాంక్స్. ఒక మంచి కొత్త కంటెంట్ మూవీ చూడాలనుకునే ప్రేక్షకులు ఈ నెల 14న థియేటర్స్ కు రండి. ల్యాంప్ మూవీ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. అన్నారు. నిర్మాత జీవీఎన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ – మా ల్యాంప్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చి బ్లెస్ చేసిన పెద్దలందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. వారు ఎంతో బిజీగా ఉన్నా వచ్చి మా టీమ్ ను సపోర్ట్ చేస్తున్నారు. ల్యాంప్ మూవీ ఒక మంచి ప్రయత్నంగా పేరు తెచ్చుకుంటుంది. మా దర్శకుడు రాజ్ మా సంస్థకు ఒక మంచి సినిమా ఇచ్చారు. మా టీమ్ సపోర్ట్ తో సినిమా బాగా వచ్చింది. థియేటర్స్ లో ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాం. ఈ నెల 14న తప్పకుండా థియేటర్స్ కు వచ్చి మా ల్యాంప్ మూవీ చూడండి. అన్నారు.


## ఆకట్టుకున్న "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ ఇటీవల విడుదలై భారీ స్పందన తెచ్చుకుంది. ఈ టీజర్‌ను తాజాగా గానా & రేడియో మిర్చి నిర్వహించిన మైండ్ స్పేస్ ఎకో రన్ లో ప్రదర్శించారు. ఈ టీజర్ ఎకో రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ చౌదరి, నిర్మాతలు మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి, దర్శకుడు సంజీవ్ రెడ్డి, రైటర్ షేక్ దావూద్ జీ పాల్గొన్నారు. ఈ చిత్రంలో హీరో విక్రాంత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కావడంతో, టీజర్‌లో అతని క్యారెక్టర్‌ను చూసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమతో బాగా రిలేట్ అయ్యారు. ఈ ఈవెంట్‌ను గానా & రేడియో మిర్చి సౌత్ రీజనల్ కంటెంట్ డైరెక్టర్ వాణి మాధవి అవసరాల ప్లాన్ చేసి విజయవంతంగా నిర్వహించారు. నేటి సమాజంలో యువత ఎదుర్కొంటున్న ఓ సమస్యను ఇతివృత్తంగా తీసుకుని, యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది.




## నా భర్తతో ఎలాంటి విభేదాలు లేవు : కల్పన

సింగర్ కల్పన కోలుకోగా ఆమె తాజాగా వీడియో విడుదల చేసింది. తన భర్తపై మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతుందని, దానిని ఆపేయాలని వీడియోలో చెప్పింది. నేను నా భర్త నా కూతురు సంతోషంగా ఉన్నాం. నాకు ఇప్పుడు 45 సంవత్సరాలు. ఈ వయస్సులో పీహెచ్ డీ, ఎల్ఎల్‌బీ చేస్తున్నాను. నా భర్త సహకారం వల్లనే ఇవన్నీ చేస్తున్నాను. మా కుటుంబం చాలా అన్యోన్యంగా ఉంది. వృతిపరమైన ఒత్తిడి కారణంగా నిద్ర పట్టడం లేదు. అందుకే చికిత్స తీసుకుంటున్నాను. వైద్యులు సూచించిన టాబ్లెట్స్ కాస్త ఓవర్ డోస్ తీసుకున్నాను. అందువలన స్పృహ తప్పి పడిపోయాను నా భర్త సకాలంలో స్పందించడం, కాలనీ వాసులు, పోలీసులు సకాలంలో స్పందించడం వలన ఈ రోజు నేను మీ ముందు ఉన్నాను. త్వరలోనే మళ్లీ నా పాటలతో మీ ముందుకు వస్తాను. ఆయన సహకారం వలన అన్ని రంగాలలో రాణిస్తున్నాను. నా జీవితంలో బెస్ట్ గిఫ్ట్ నా భర్త. నా ఆరోగ్యం గురించి ఎంక్వైరీ చేసిన అందరికి నా కృతజ్ఞతలు అని కల్పన వీడియోలో తెలిపింది.



## కంఫర్ట్ లేదన్న ఫొటోలు తీస్తారా..?



టాలీవుడ్ యువ నటి రుక్సార్ ధిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం "రన్ ఆంటోని"తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా? అంటూ జర్నలిస్ట్‌లను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫొటోలు తీయవద్దు నేను కంఫర్ట్‌గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ" రుక్సార్ చెప్పుకోచ్చింది.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756

## హెచ్ఎం మాధవికి ఉత్తమ సేవా గుర్తింపు అవార్డు

చిట్యాల మార్చి 07 (సాక్ష్యం)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిష్టాత్మక ఉమెన్ ఇన్స్పైరింగ్ ఎక్సలెన్సీ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు ను చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి అందుకున్నారు ఈ సందర్భంగా హైదరాబాద్ లోని భాస్కర ఆడిటోరియంలోనీ పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం లో విద్యారంగంలో అందించిన సేవలకు హెచ్ఎం మాధవికి ప్రముఖ సినీ నటులు సుమన్, దివ్యవాణి ల చేతుల మీదుగా అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల కాలంగా పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి జీవితంలో అనేకమంది విద్యార్థినీ , విద్యార్థులను ఉత్తమ శ్రేణి విద్యార్థులుగా , ఉత్తమ బావి పౌరులుగా తీర్చిదిద్దేందుకు నా వంతుగా తీవ్రంగా కృషి చేస్తున్నానని తెలిపారు.నా కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేసిన పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఫౌండర్ డాక్టర్ అద్దంకి రాజా,మాజీ మంత్రి వేణుగోపాచారి కి , పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు బాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## ఘనంగా జన్ ఔషధీ దివాస్ కార్యక్రమం

### జనరిక్ మందులు వాడవలెను: డిఎంహెచ్ఓ

చిట్యాల మార్చ్ 07(సాక్ష్యం)

జనరిక్ మందులు వాడవల్సిందిగా సలహాలు సూచనలు చేసిన నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు.చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో జెన్ ఔషధీ దివాస్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జనరిక్ మందులు 50 నుండి 80% డిస్కౌంట్ ఉంటుంది మాత్రలో మందు అదే ఉంటుంది కానీ మాత్ర తయారు చేసే కంపెనీలు వేరువేరు పేరు





మీద తయారుచేసి 50 నుండి 80% అధికార రుసుము వసూలు చేస్తారు. కనుక అందరు జనరిక్ మందులను వాడవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా వేణుగోపాల్ రెడ్డి,డిటిసిఓ డా కళ్యాణ్ చక్రవర్తి,దేవరకొండ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా రవి,డా వెంకటేశం,డా సత్య నరేష్,సూపర్వైజర్ వెంకటరమణమ్మ,ఏఎన్ఎంలు ఆరోగ్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్.

- ఓటమి విజయానికి నాంది కావాలి.
- రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో విజేత జగ్గయ్యపేట టీం.
- అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు బండారు అయ్యప్ప.

కోదాడ మార్చి 7 (సాక్ష్యం)

క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని ఓటమి విజయానికి నాంది కావాలని అంతర్జాతీయ ఐపిఎల్ క్రీడాకారుడు బండారు అయ్యప్ప అన్నారు. శు



క్రవారం కోదాడ పట్టణంలోని కటకమ్మ గూడెం రోడ్ లో గల మైదానంలో కోదాడ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. కోదాడలో క్రికెట్ తో పాటు క్రీడల అభివృద్ధికి లాజర్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని యువత చెడు మార్గంలో నడవకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన విజేతలకు ట్రోఫీ లతోపాటు చెక్కులను అందజేశారు. వారం రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో 30 జట్టులో పాల్గొనగా ప్రథమ స్థానంలో ఆంధ్రప్రదేశ్ జగ్గయ్యపేట టీం, ద్వితీయ స్థానం కోదాడ బైపాస్ 11 టీం, తృతీయ స్థానం కోదాడ టీం, నాలుగో స్థానంలో కోదాడ టీచర్స్ టీం లు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహకులు లాజర్, సన ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ నవమన్, పంది తిరపయ్య, షేక్ అలీమ్, రాజేష్, నాగప్రసాద్, అభి మస్తాన్, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి

### అమ్మాయిల చదువు ఇంటికి వెలుగు.. విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి... మహిళా దినోత్సవ వేడుకలలో కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి07,( సాక్ష్యం న్యూస్ )

మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో తెలంగాణ గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ముందస్తు గా మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా మహిళలు అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం అని అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందనితెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ , గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తల్లితండ్రులు మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈఓ నాగలక్ష్మి, టీ డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, డి ఎస్ఓ రుక్మిణి, టీ జి సెక్రటరీ రాణి, టీజీ ప్రెసిడెంట్ వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ రామారావు, సెక్రటరీ భార్గవ్,విజయలక్ష్మి, మహిళా సంఘాల నాయకురాలు ఉష, నందిని, కార్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు, పాల్గొన్నారు.

## దళిత బంధం మరియు అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేయాలి: మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయఖేడ్ మార్చ్ 7(సాక్ష్యం న్యూస్)

నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల అప్పుడు వారి మేనిఫెస్టోలు పెట్టినట్లుగా దళిత గిరిజనులకు





అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ఇస్తామని చెప్పిన 12 లక్షల రూపాయలు వెంటనే అమలు చేయాలని గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను మరియు గిరిజనులను మోసం చేసింది అని తెలిపారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దళితులకు మూడు లక్షల చొప్పున వారి అకౌంట్లో జమ చేసి ఇచ్చి డబ్బులను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం తగదు అని వాటిని మరియు వాటితో పాటు మిగిలిన దళిత మందు డబ్బులను లబ్ధిదారులైన దళితులకు చెల్లించాలని తెలిపారు. అలాగే మీరు అమలు చేస్తామన్న అంబేద్కర్ అభయ హస్తం పథకం కూడా వెంటనే అమలు చేయాలని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, విఠల్ రావు పటేల్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లు అభిషేక్ షెట్కార్,విఠల్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మున్సిపల్ కోఆప్షన్ గోపాల్, మాజీ సర్పంచ్లు సంగప్ప, చెన్ బసప్పా,వెంకటేశం, సుదర్శన్, విజయ్,దత్తు,రాజు నాయక్,సల్మాన్, ప్రసాద్,జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు భూపాల్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు దళిత నాయకులు విశ్వనాథ్,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,యువత అధ్యక్షులు మచ్చేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, నర్సింలు యాదవ్, నాయకులు ప్రసాద్,విఠల్ రెడ్డి,పోచయ్య,శివ కుమార్,సర్దార్,రాజు,శ్రీనివాస్,సందీప్, పాల్గొన్నారు.

## యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

### మార్చి 18న కె.యు లో “యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు” పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయి బోలా

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని, ఇది భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలోని విద్యారంగం పట్ల వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులనుకాలరాయడమేనని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర విద్యారంగం పట్ల ఏమాత్రం బోధన అనుభవం లేని వారిని, వివిధ రంగాల్లోని బడా కార్పొరేట్ పారిశ్రామిక వ్యాపారవేత్తలను వి.సి లుగా నియమించుకునే వెసులుబాటును నూతన ముసాయిదాలో పొందుపరచడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఇలాంటి సంస్కరణలు విశ్వవిద్యాలయాలను క్రమంగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్



అధ్యక్షులు కాంపాటి పృథ్వి, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా అన్నారు.శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత( పిడిఎస్ యు) ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి, కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా పృథ్వీ,అనిల్ లు మాట్లాడుతూ పి.డి.యస్.యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ మార్చి 18న కాకతీయ విశ్వవిద్యాలయంలో “యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు” నిర్వహిస్తున్నామని తెలిపారు. బిజెపి ప్రభుత్వం దేశంలోని విద్యావేత్తలను,మేధావును,ప్రజాస్వామికవాదులను,వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా ఏకపక్షంగా విద్యారంగంలో దేశ వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక సంస్కరణలకు పూనుకుంటున్నదని విమర్శించారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నల్లో విద్యా కాషాయీకరణే ధ్యేయంగా, దేశ లౌకిక వ్యవస్థ విచ్ఛిన్నమే లక్ష్యంగా దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసనే కుట్రపూరిత చర్యలకు ఒడిగడుతున్నది. నూతన జాతీయ విద్యా విధానం 2020, యూజీసీ నూతన ముసాయిరా 2025 తీసుకువచ్చి విద్యార్థుల్లో కుల,మత తత్వాలతో కూడిన మూఢత్వ భావాలను పెంపొందిస్తూ, ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక, మానవీయ లక్షణాలను సమాధి చేయచూస్తున్నది. యుజిసి నూతన ముసాయిదా రాష్ట్ర యూనివర్సిటీల మనుగడను, స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చుతుందన్నారు. విశ్వవిద్యాలయాల్లోని వైస్ ఛాన్సలర్ (వి.సి)ల నియామక ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వాలకు, సెర్చ్ కమిటీలకు సంబంధం లేకుండానే రాష్ట్ర గవర్నర్లకు అప్పగించటం, పెట్టుబడిదారులకు కుట్రపూరితంగా కట్టబెట్టే చర్యలు అని అన్నారు.మోడీ ప్రభుత్వం దేశంలోని విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ,నాణ్యమైన బోధన పరిశోధనలకు సరిపడ నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నది. మరోవైపు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేటికీ విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా, గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ,యువతకు ఉద్యోగా నోటిఫికేషన్లు వేయకుండా,విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తిగా విస్మరించింది.

కాబట్టి విశ్వవిద్యాలయాలను కుట్రపూరితంగా నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను విద్యార్థి లోకం సంఘటితంగా ప్రతిఘటించి,విశ్వవిద్యాలయాల స్వయంప్రతి పత్తిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మార్చి 18న కె.యు లో జరిగే “యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు” ముఖ్య వక్తలుగా కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్. కాత్యాయనీ విద్మహే, కేయూ ప్రొఫెసర్ వై.వెంకయ్య లు పాల్గొని ప్రసంగిస్తారని, అలాగే దేశంలోని వివిధ యూనివర్సిటీల నుండి పి.డి.ఎస్.యు. ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.

ఈ సదస్సుకు విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులుబి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు పి.అనూష, కె.యు అధ్యక్షులు బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, జిల్లా నాయకులుగణేష్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హక్కుల బిసాధికారత... విజయోత్సవం వైపు

ఈ సృష్టికి మూలం స్త్రీ.స్త్రీ లేనిదే ఈ సృష్టి లేదు. ఎక్కడైతే స్త్రీ గౌరవించబడుతుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. లింగ వివక్షత చూడకుండా చూడడమే స్త్రీకి మనమిచ్చే గౌరవం. నాడు 1908లో అమెరికాలో కార్మిక స్త్రీలు శ్రమకు తగ్గ వేతనం పని దినాల తగ్గింపు, ఓటు హక్కు కోసం ప్రారంభమైన ఉద్యమం 1910 మార్చి 8విజయం సాధించారు .దీనికి ప్రతీకగా మొదట 2011, మార్చ్ 8,అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకున్నారు. భారతదేశము మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ మహిళలపై ఇప్పటికీ అత్యాచారాలు దౌర్జన్యాలు జరుగుతున్నాయి. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యా, వైద్యం పరంగా ముందంజలో వున్నారు.



మహిళలకు రాజ్యాంగంలో అనేక చట్టాలు కల్పించిన కల్పించినప్పటికీ వాటి నిర్వర్తించడంలో ప్రభుత్వాలు వెనుక బడ్డాయి. భారత ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా చట్టసభలో 33% మహిళలకు కల్పించడం జరిగింది. మహిళా అక్షరాష్యత 64.63% ఉండగా మహిళా జిడిపి 18% వుంది. మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారు. దేశ అత్యున్నత స్థాయి నుంచి గగనతల వైపు మహిళలు ముందుకు దూసుకుపోతున్నారు. మహిళల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది. జాతీయ మహిళా కమిషన్ మహిళలపై జరిగే దాడులను అరికట్టి వారి సంక్షేమం కోసం కృషి చేస్తుంది. కేంద్రం మహిళా సంక్షేమం కోసం బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించింది. మహిళలకు ఉచితంగా న్యాయం అందెందుకు లీగల్ ఎయిడ్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు త్వరితగతిన శిక్షలు పడేందుకు నూతన చట్టాలను తేవడం జరిగింది.స్త్రీలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా సమాన హక్కులను రాజ్యాంగం కల్పించింది. మహిళల కోసం భారత ప్రభుత్వం అనేక చట్టాలను ఈసుకు రావడం జరిగింది. ముఖ్యంగా రక్షణ కోసం గృహంస నిరోధక చట్టం,వరకట్న నిషేధ చట్టం,లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టం, పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, ప్రసూతి ప్రయోజన చట్టం,నిర్భయ చట్టం తీసుకురావడం జరిగింది. మహిళల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది ఇందులో ముఖ్యంగా జనని సురక్ష యోజన బేటి బచావో బేటి పడావో ఉజ్వల పథకం లాంటివి ప్రవేశపెట్టడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ మహిళలు ఆర్థికంగా రాజకీయంగా విద్యా వైద్యం పరంగా ఎదుగు తున్నప్పటికీ రక్షణ పరంగా ఇంకా అనేక ఇబ్బందులు ఎదురు కుంటూనే వుంటున్నారు. ఈ సమస్యను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించి మహిళల రక్షణ కోసం, రక్షణ యంత్రాంగాన్ని, మహిళా న్యాయం కోసం ఫాస్ట్రాక్ట్ కోర్టులు ఎక్కువ మొత్తం లో ఏర్పాటు చేసినప్పుడే వారి కళ్ళలో ఆనందం చూడగలుగుతాం..

ఇది మహిళలకు మనము ఇచ్చే నిజమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు.

**వీరబోయిన రామాంజనేయులు యాదవ్**
**సీనియర్ జర్నలిస్ట్ , అడ్వకేట్**
**నల్గొండ.**

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

### అదుపు తప్పి డీ కొట్టిన ట్రాక్టర్

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డు లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. అతి



వేగంగా వస్తున్న ట్రాక్టర్ రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న మోటార్ సైకిల్ ను డీ కొట్టింది.అనంతరం పక్కనే ఉన్న పాఠ శాల గోడను టాక్ట్రర్ ఢీకొట్టింది. ట్రాక్టర్ ఢీకొన్న వేగానికి గోడ పిల్లర్ సైతం విరిగిపోయింది. ఈ సంఘటనలో మోటార్ సైకిల్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు ఎగిరి కింద పడ్డారు. ఈ సంఘటనలో మోటార్ సైకిల్ పై ప్రయాణిస్తున్న యాకుబ్ కు తీవ్ర గాయాలు కాగా ముజా హిద్కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే యాకుబ్ ను 108లో ప్రథమ చికిత్స అనంతరం జమ్మికుంట లోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో చికిత్స జరిపారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నారు.